# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ మంగళవారం | 14 జనవరి 2025 | ■ 11 పేజీలు




## పసుపు బోర్డుకు గ్రీన్ సిగ్నల్

● 6లో

- ■ దశాబ్దాల కల నెరవేరిన వేళ..
- ■ నిజామాబాద్ జిల్లాలో ఏర్పాటుకు ప్రధాని మోడీ గ్రీన్ సిగ్నల్
- ■ నేడు వర్చువల్‌గా ప్రారంభించన్ను కేంద్ర మంత్రి పీయూష్ గోయల్
- ■ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రైతులకు చేకూరనున్న లబ్ధి
- ■ పెరగనున్న ఎగుమతులు ■ అందుబాటులోకి పరిశ్రమలు
- ■ ఉమ్మడి జిల్లాలో 30వేలకుపైగా ఎకరాల్లో పసుపు సాగు

## కలవరపెడుతున్న చిరుతలు

- ■ నిషాని అటవీ ప్రాంతంలో అటవీశాఖ అధికారుల కెమెరాకు చిక్కిన రెండు చిరుత పులులు
- ■ భయాందోళనలో ప్రజలు-5లో



# సకల సిరుల.. సంక్రాంతి

- ■ సంక్రాంతి వచ్చె.. సంబురాలు తెచ్చె
- ■ ఊరూరా ఆకట్టుకున్న భోగి మంటలు
- ■ రంగులమయమైన వాకిళ్లు
- ■ మార్కెట్‌లో సంక్రాంతి సందడి
- ■ గాలిపటాలు, రంగుల విక్రయాలు
- ■ నేడు సరదాల సంక్రాంతి



సంక్రాంతి అంటే కొత్త శోభ.. సంక్రాంతి అంటే కొత్త పంట.. సంక్రాంతి అంటే కొత్త అల్లుళ్ల రాక.. భోగి మంటలు, రంగవల్లులు, గొబ్బెమ్మలు, గంగిరెద్దులు, హరిదాసులు, కీర్తనలు, గాలిపటాలు, అరిసెలు, చకినాలు వంటి పలు రకాల నోరూరించే వంటకాలు.. అంతేకాదు తగ్గేదేలే అంటూ పోటాపోటీగా కోడిపందాలు. అన్ని పండుగల్లా కాకుండా ఈ పండుగకు అనేక ప్రత్యేకతలున్నాయి. మూడు రోజులు జరిగే ఈ వేడుకలను చూడాలంటే పల్లెలవైపు చూడాల్సిందే. ఇంటికి చేరే ధాన్య రాశులతో.. కళకళలాడే గుమ్మాల తోరణాలతో విలసిల్లుతూ కాంతిని తీసుకొచ్చేదే సంక్రాంతి. భోగి పండగను సోమవారం ఉమ్మడి జిల్లాలో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులకు భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు.








### కుమ్రంభీం స్ఫూర్తితో

# అభివృద్ధికి కృషి

- ■ జోడేఘాట్‌ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం ■ జిల్లా ఇన్‌చార్జీ మంత్రి సీతక్క
- ■ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన ■ జంగుబాయి క్షేత్రంలో పూజలు
- ■ ఆదివాసీ సంప్రదాయ చీరకట్టుతో ఆకట్టుకున్న మంత్రి సీతక్క - 11లో



పాఠకులకు, ప్రకటన కర్తలకు, జర్నలిస్టు మిత్రులకు, అధికారులకు, నాయకులకు, వ్యాపార, వాణిజ్యవేత్తలకు, కాంట్రాక్టర్లకు, కవులకు, కళాకారులకు, మహిళామణులకు, ప్రతీ ఒక్కరికీ మకర సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు.. ఈ సందర్భంగా మంగళవారం కార్యాలయానికి సెలవు. పునఃదర్శనం బుధవారం

# కొత్త రేషన్ కార్డుల జారీకి మార్గదర్శకాలు

**ఆదిలాబాద్, జనవరి 13 (ప్రభాత సమాచారం)**
రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువు తీరిన అనంతరం ఎన్నికల నేపథ్యంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుంది. అందులో భాగంగా ఇప్పటికే పలు హామీలను అమలు చేసింది. తాజాగా సంక్రాంతి పండగ వేళ.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. కొత్త రేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు ప్రకటించింది. అందుకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రభుత్వం సోమవారం విడుదల చేసింది. కుల గణన సర్వే ఆధారంగా తయారు చేసిన రేషన్ కార్డులు లేని కుటుంబాల జాబితాను జిల్లా కలెక్టర్లతోపాటు జీహెచ్ఎంసీ కమిషనర్‌కు క్షేత్ర స్థాయి పరిశీలన కోసం పంపబడుతుందని తెలిపింది. మండల స్థాయిలో ఎంపిడిఓతోపాటు యూఎల్‌బీలో మున్సిపల్ కమిషనర్ ఈ మొత్తం ప్రక్రియకు బాధ్యులుగా చేస్తూ ప్రభు త్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లేదా జీసీఎస్ఓ పర్యవేక్ష



కులుగా వ్యవహరించనున్నారు. ముసాయిదా జాబితాను గ్రామసభతోపాటు వార్డు సభలో ప్రదర్శించి.. చదివి వినిపించి.. అనంతరం చర్చించిన తరువాత ఆమోదిస్తారు. అలాగే గ్రామసభ లేదా వార్డు సభల ద్వారా ఆమోదించబడిన లబ్దిదారుల అర్హత జాబి తాను మండల లేకుంటే మున్సిపల్ స్థాయిలో ఇచ్చిన లాగిన్‌లో నమోదు చేసి జిల్లా కలెక్టర్ లేదా జీహెచ్ఎంసీ కమిషనర్ లాగిన్‌కు పంపాలని తెలిపింది. ఆ విధంగా పంపిన జాబితాను జిల్లా కలెక్టర్ లేదా జీహెచ్ఎంసీ కమిషనర్ పరిశీలించి సంతృప్తి చెందితే కమిషనర్ లాగిన్‌కి పంపాల్సి ఉంటుంది. తుది జాబితా ప్రకారం.. సీసీఎస్ కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తారు. ఆ క్రమంలో అర్హత కలిగిన వారికి.. ఒకే ఒక్క ఆహార భద్రత (రేషన్) కార్డులో పేర్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. ఆహార భద్రత (రేషన్) కార్డులలో కుటుంబ సభ్యుల మార్పులు.. చేర్పులు చేయాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. గణతంత్ర దినోత్సవం ఈ నెల 26 నుంచి పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఆహార భద్రత రేషన్ కార్డులు జారీ కానున్నాయి. దీంతో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న వినతుల పరిష్కారం కోసం సర్కారు ముందడుగు వేసినట్లయింది. కొత్త రేషన్ కార్డుల మంజూరుతో పాటు.. పాత రేషన్ కార్డులలో మార్పులు, చేర్పులు చేయనున్నారు. ఈ మేరకు కొత్త రేషన్ కార్డుల మంజూరుకు సంబంధించిన మార్గదర్శకాలను విడుదల చేశారు.



## ఖానాపూర్ తపాలా కార్యాలయంలో ఆధార్ సెంటర్ ఏర్పాటు

**ఖానాపూర్, జనవరి 13 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని సబ్ పోస్ట్ ఆఫీస్ కార్యాలయంలో ఆధార్ సెంటర్ ను ఏర్పాటు చేసినట్లు నిర్మల్ సబ్ డివిజన్ తపాలా అధికారి సందీప్ తెలిపారు. ప్రజల సేవలో భాగంగా తపాలా కార్యాలయంలో ఆధార్ సెంటర్ ను ఏర్పాటు చేసినట్లు సందీప్ పేర్కొన్నారు. ఆధార్ కార్డులో మొబైల్ నెంబర్, అడ్రస్ సవరణ, ఫింగర్ ప్రింట్ అప్డేట్ చేసుకోవచ్చని ఆయన తెలిపారు. అంతే కాకుండా తపాలా కార్యాలయంలో ప్రజల కోసం పొదుపు పథకాలు, తపాలా జీవిత బీమా, రికార్డింగ్ డిపాజిట్, వృద్ధులకు సీనియర్ సిటిజన్ పథకం, మహిళలకు ప్రత్యేకంగా మహిళ సంయోజన పథకం, ఆడ పిల్లల కోసం సుకన్య సమృద్ధి పథకం లాంటి పొదుపు పథకాలను తపాలా శాఖ ప్రవేశపెట్టిందని తెలిపారు. ప్రజల కోసం తపాలా శాఖ సేవ భావంతో ప్రవేశపెట్టిన పథకాలలో ప్రజలు భాగస్వామ్యం కావాలని ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వివరాల కోసం మీ దగ్గరలో ఉన్న పోస్టల్ సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ తపాలా శాఖ సబ్ పోస్ట్ మాస్టర్ పీ.నవీన్, పోస్టల్ అసిస్టెంట్ శ్రీకాంత్, పోస్ట్ మ్యాన్ రంజిత్ కుమార్, సిబ్బంది సయ్యద్ సద్దాం, సాదాబ్, ఎం.నర్సయ్య, రణదీర్, బీ.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గల్ఫ్ సంక్షేమ సమితి సేవలు అభినందనీయం




**జన్నారం, జనవరి 13 (ప్రభాత సమాచారం)**
పేదల కోసం పేద గల్ఫ్ సంక్షేమ కార్మికుల కోసం గల్ఫ్ సంక్షేమ సభ్యులు చేస్తున్న సేవలు అభినందనీయమని జన్నారం ఎస్సై గుండేటి రాజ వర్ధన్ అన్నారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో గల్ఫ్ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి ఈ సమితి చేస్తున్న సేవలు అభినందనీయమని, సామాజిక సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. సమితి సభ్యులు ఈ క్యాలెండర్ ద్వారా అందిస్తున్న సందేశం గల్ఫ్ కార్మికుల ఐక్యత, వారి కుటుంబాలకు భరోసా అనే సమాచారం అందించబడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ కొత్తపెల్లి భాస్కర్, లింగన్న, కమిటీ సభ్యులు, సేపూరి గోపాల్, శివనూరి శ్రీనివాస్, భూమారెడ్డి, గోనెగట్టయ్య పాల్గొన్నారు.

## గోదారంగనాథ స్వామి కల్యాణం

**ఆదిలాబాద్, జనవరి 13 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్‌లోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో గోదా రంగనాథ స్వామి కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా జరిపారు. స్వామివారి కళ్యాణ ఘట్టాన్ని నేత్రపర్వంగా నిర్వహించడంతో ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ గోదా రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా జరిపారు. పట్టణంతో పాటు గ్రామాల నుండి భక్తులు హాజరయ్యారు. దీంతో ఆలయ ప్రాంగణం సందడిగా మారింది.

## ఆస్పత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి



- రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని తనిఖీ చేసిన ఎమ్మెల్యే పాయల్ శంకర్
- చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి.. వారిని అందుతున్న సేవలను తెలుసుకున్న ఎమ్మెల్యే
- ఆస్పత్రిలో పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే

**ఆదిలాబాద్, జనవరి 13 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని సోమవారం ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. చికిత్స పొందుతున్న రోగులతో ఆయన మాట్లాడారు. వారికి అందుతున్న వైద్య సేవలను వైద్యులతో మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పరిసరాలను పరిశీలించిన ఎమ్మెల్యే రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో మరుగుదొడ్లు, మూత్రశాలలు అపరిశుభ్రంగా ఉండడంతో శానిటేషన్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా ఇక్కడి అన్ని వర్గాల ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ఆదిలాబాద్‌కు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కేటాయించిందన్నారు. ఆస్పత్రితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఎప్పటికప్పుడు ఉంచాలని సంబంధిత కాంట్రాక్ట్ సిబ్బందికి సూచించారు. ఆసుపత్రికి నిరుపేద రోగులు ఎంతో మంది వైద్యంపై నమ్మకంతో వస్తారని, వారికి కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించాలని రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్ కు సూచించారు. ఆస్పత్రి పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ముమ్మాటికీ పర్యవేక్షణ లోపం, నిర్లక్ష్యం కారణం అని మండిపడ్డారు. అదేవిధంగా ఆస్పత్రి ప్రారంభమైన 3 ఏళ్లకే సీలింగ్ ఊడిపోవడం పై ఆశ్చర్యం కలిగిస్తుందని అన్నారు. ఆస్పత్రిలో పూర్తి సౌకర్యాలతో పాటు, పరిశుభ్రమైన వాతావరణం, పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. ఇందులో నాయకులు మయూరి చంద్ర, నిఖిల్, లింగన్న నారాయణ తదితరులున్నారు.

## జోరుగా మొరం దందా
# కనుమరుగవుతున్న గుట్టలు



**బోథ్ (ఆదిలాబాద్), జనవరి 13 (ప్రభాత సమాచారం)**
నియోజకవర్గంలోని 44వ జాతీయ రహదారి పక్కన ఉన్న గుట్టలు కొద్దికొద్దిగా రోజురోజుకు మొరం మాఫియా వల్ల తరిగిపోతున్నాయి. పచ్చని చెట్లు వన్యప్రాణులకు నెలవై ఉన్న ప్రాంతం మొరం తవ్వకాల మాఫియా చేతుల్లో పడి ఉనికిని కోల్పోయే ప్రమాదం ఏర్పడిందని పర్యావరణ ప్రేమికులు హెచ్చరిస్తున్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా నిత్యం మట్టిని తరలిస్తున్న అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. జేసీబీ, ప్రైవేటు వాహనాల యజమానులు కళ్ళముందే గుట్టలు కరిగిస్తున్న తమకేమీ పట్టనట్లుగా అధికారులు వ్యవహరిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. జేసీబీలతో ఇష్టానుసారంగా గుట్టలను తవ్వి విలువైన మొరం మట్టిని ప్రైవేటు వాహనాల ద్వారా గృహ నిర్మాణదారులకు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు విక్రయిస్తూ లక్షల్లో సొమ్ము చేసుకుంటున్నారు అనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. రెవెన్యూ అధికారులకు విషయం తెలిసిన పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండా మట్టి మాఫియా అక్రమ రవాణా జోరుగా సాగుతుంది. మట్టి మాఫియా అక్రమ మొరం తరలింపుతో ప్రభుత్వానికి పెద్ద ఎత్తున రావాల్సిన ఖజానాకు ప్రభుత్వానికి రాకుండా చేస్తున్నారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి మొరం మాఫియాకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

**నిబంధనలు వర్తించవా..?**
ప్రభుత్వ, ప్రైవేటు భూముల్లో మొరం మట్టి తవ్వకాలు చేపట్టాలంటే రెవెన్యూ, మైనింగ్ అధికారుల అనుమతి తప్పనిసరి ఈ నిబంధనలను పట్టించుకోకుండా మొరం మాఫియా గుట్టు చప్పుడు కాకుండా ఈ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ఈ విషయమై ఎమ్మార్వో కలీమ్‌ను వివరణ కోరగా మొరం తవ్వకాలకు ఎటువంటి అనుమతి లేదని, చర్యలు తీసుకుంటామన్నారు.

## ఘనంగా భోగి వేడుకలు..



**ముథోల్, జనవరి 13 (ప్రభాత సమాచారం)**
మండల వ్యాప్తంగా ప్రజలు భోగి పండుగను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. గ్రామాలలో భోగిమంటల కాంతులు విరజిమ్మాయి. తమ కష్టాలను తొలగించాలని ప్రజలు అగ్ని దేవుడిని ప్రార్థించారు. తెల్లవారుజాము నుంచే భోగి మంటలతో ఇంట్లో ముందు రంగు రంగుల ముగ్గులు వేస్తూ చిన్న పెద్ద సందడి చేశారు. మండల కేంద్రంలోని కౌటా, బిద్రెల్లి, కిర్గుల్ తదితర గ్రామాల్లో భోగి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులకు భోగి పండ్లు పోశారు. ఈ సందర్భంగా భోగి మంటలు వేసిన చోట ఏర్పాటు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు గంగిరెద్దు ఆటలు అందరినీ ఆలరించాయి.

### ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో..

**ఆదిలాబాద్, జనవరి 13 (ప్రభాత సమాచారం)**
భోగి పండుగ రోజున ఉదయమంతా భోగి మంటలతో సందడిగా గడిపితే.. సాయంత్రం వేళలో చిన్నారుల తలపై భోగి పండ్లు పోసే కార్యక్రమాన్ని నిర్వహించారు. తమ పిల్లలపై తల్లిదండ్రులు, చుట్టుపక్కల వారు చిన్నారుల తలపై భోగి పళ్లను పోసి ఆశీస్సులు అందజేశారు. ఇందులో భాగంగా ఆదిలాబాద్ పట్టణంలోని వాల్మీకినగర్‌లోని సాదుల అశోక్ నివాసంలో భోగి పళ్ళ పండుగను సోమవారం ఘనంగా నిర్వహించారు. చుట్టూ పక్కల వారు వచ్చి సందడి చేశారు. తమ చిన్నారుల తల మీద భోగి పళ్ళు పోసి తల్లిదండ్రులు, ఇరుగుపొరుగు వాళ్ళు వారిని ఆశీర్వదించారు. రేగు పండ్లతో పాటు అందులో బంతి, చేమంతి పూల రెక్కలు, నాణేలు వేసి హారతులిచ్చారు. చిన్నారులను ఆశీర్వదించారు. భోగి మంటలు వేసి తమ కష్టాలను తొలగించాలని ప్రజలు అగ్ని దేవుడిని ప్రార్థించారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా మొదటి రోజు భోగి పండుగ సంబురాలు ఘనంగా జరుపుకున్నారు.





# రైతుల జీవితాలు తెగిన గాలిపటంలా మారాయి

## మాజీ మంత్రి జోగు రామన్న - పట్టణంలో వినూత్న నిరసన

**ఆదిలాబాద్, జనవరి 13 (ప్రభాత సమాచారం)**
కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలతో రైతులు, సామాన్య ప్రజానీకం పరిస్థితి తెగిన గాలిపటంలా మారిందని మాజీ మంత్రి, బీ.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షులు జోగురామన్న అన్నారు. రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా బీ.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఆందోళన చేపట్టారు. స్థానిక ఆర్ అండ్ బీ విశ్రాంతి భవనం నుండి ర్యాలీగా బయలుదేరిన నాయకులు బస్ స్టాండ్ ఎదుట పాత జాతీయ రహదారిపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ హోరెత్తించారు. గాలి పటాలపై డిమాండ్లను రాసి వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. ధర్నాలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రాలను దగ్ధం చేసేందుకు నేతలు యత్నించగా వారిని పోలీసులు నిలువరించడం ఉద్రిక్తతకు దారి తీసింది. జోగురామన్నను అక్కడి నుండి పంపించేందుకు పోలీసులు ప్రయత్నించడంతో ఇరువురి మధ్య కొంత తోపులాట చోటు చేసుకుంది. పోలీసులు ఆందోళన కారులను సముదాయించే ప్రయత్నం చేశారు.

**కాంగ్రెస్ ప్రభుత్వంతో రైతులకు అవస్థలు..**
ఈ సందర్భంగా జోగురామన్న మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి వాటిని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన అన్నదాతల పరిస్థితి తెగిన గాలిపటంలా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు రుణమాఫీ చేశామని ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితి పూర్తి భిన్నంగా ఉందన్నారు. రైతు భరోసా కింద ఆర్థిక సహాయం అందించకపోవడంతో పెట్టుబడికి నగదు లేక రైతులు అల్లాడుతున్నారని వాపోయారు. పెన్షన్లు, రేషన్ కార్డులు ఇలా అనేక పథకాలను ప్రభుత్వం అమలు చేయల్సి ఉన్నా.. ప్రజా సమస్యలపై పట్టింపు లేకుండా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. రైతులు, సామాన్య ప్రజానికానికి బీఆర్ఎస్ ఎల్లవేళలా అండగా ఉంటుందని, వారికి న్యాయం జరిగేంత వరకు పోరాడతామని స్పష్టం చేశారు. రైతుల కోసం ఎటువంటి త్యాగాలకైన బీఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో విజ్జగిరి నారాయణ, గంద్రత్ రమేష్, సేవ్వా జగదీష్, చందల రాజన్న, పరమేశ్వర్, కుమ్రా రాజు, అప్కామ్ గంగయ్య,అడపా తిరుపతి, బట్టుసతీష్, యూనిస్ అక్బనీ,సాజిత్ ఉద్దీన్, కాస్తల ప్రేమల, స్వరూప రాణి, బోదగం మమతా, పర్వీన్, కరుణ, అశోక్ స్వామి, పవన్ నాయక్, కొండా గాణేష్, ధమ్మా పాల్, వసంత్, ఉగ్గే విఠల్, చెన్నై సాయి పాల్గొన్నారు.

# ఆశ్రమ అభివృద్ధికి కృషి చేస్తా



**తలమడుగు, జనవరి 13 (ప్రభాత సమాచారం)**
తలమడుగు మండలంలోని పల్సి తాండలో సంత్ శ్రీ నారాయణ బాబా ఆశ్రమంలో జరిగిన ఆలయ 29వ వార్షికోత్సవానికి (అఖండ హరినామ మహా యజ్ఞోత్సవానికి) సోమవారం ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే నాయకులతో కలిసి ఆశ్రమంలో ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సంత్ శ్రీ నారాయణ బాబా ఆశ్రమాన్ని అభివృద్ధి చేస్తామన్నారు.

# బాధితుడికి ఫోన్ అందజేత

**ఆదిలాబాద్, జనవరి 13 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో ఈ నెల 3న మొబైల్ ఫోన్ ను పోగొట్టు కున్న బాధితునికి టూటౌన్ పోలీసులు సోమవారం తిరిగి మొబైల్ ఫోను అందజేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని షాద్నగర్ కాలనీకి చెందిన ముజీబ్ ఖాన్ ఈనెల 3న బస్టాండ్ ప్రాంతంలో తన మొబైల్ ఫోను పోగొట్టుకున్నా రన్నారు. దీనిపై టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఐఎంఈఐ నెంబర్ ఆధారంగా పోయిన మొబైల్ ఫోను దొరకబట్టిన టూ టౌన్ సీఐ కరుణాకర్ రావు, ఎస్సై విష్ణు ప్రకాష్ ఆధ్వర్యంలో ఐడి పార్టీ కానిస్టేబుల్ నరేష్ క్రాంతి ప్రవీణ్ నరేందర్‌లతో కలిసి మొబైల్ ఫోను అందజేసినట్లు తెలిపారు. తను పోగొట్టుకున్న 20 వేల రూపాయల విలువగల మొబైల్ ఫోన్ తిరిగి తనకు అందజే సినందుకు ముజీబ్ పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# గణతంత్ర వేడుకలకు ప్రత్యేక అతిథులుగా 10 మంది ఎంపిక

**ఉట్నూర్, జనవరి 13 (ప్రభాత సమాచారం)**
ఈనెల 26న ఢిల్లీలో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు ప్రత్యేక ఆహ్వానితులుగా ఉమ్మడి జిల్లాలోని 10 మందిని ఎంపిక చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆయా రంగాల్లో వీరు చేసిన కృషితో పాటుగా రూరల్ డెవలప్మెంట్, కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధి పై హ్యాండి క్రాఫ్ట్ విభాగంలో ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం తాడిహత్నూర్ గ్రామానికి చెందిన జాడే సుజాత, కుంరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం పర్డి గ్రామానికి చెందిన ఎస్.జయంతి రాణి, రూరల్ డెవలప్‌మెంట్ విభాగం నుండి కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలం కుకుడ గ్రామానికి చెందిన పోర్తేటి శ్రీదేవి, ఆదిలాబాద్ లోని ఇంద్రవెల్లిలో గిన్నెరకి చెందిన మెస్రం లలిత, పీఎం జన్‌మన్ విభాగం నుండి ఆదిలాబాద్ జిల్లాలోని ఖండాల కి చెందిన ఆత్రం రాంబాయి, సిడాం భీంరావు, ఉట్నూర్ మండలంలోని ధర్మాజీ పేట్ కి చెందిన కొవ్వాడ లక్ష్మిబాయి, అయ్యు, మడావి రాంబాయి, మానిక్‌రావు ఎంపికయ్యారు. వీరు ఢిల్లీలో ఈనెల 26న కర్తవ్య పథ్ లో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలను వీక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిన ప్రత్యేక అతిథుల జాబితాలో వీరు ఉన్నారు. పీఎం జన్ మన్ పథకంలో భాగంగా గ్రామంలో ఇంటింటికీ సోలార్ పవర్ ఏర్పాటు చేయడంతో గ్రామంలో నలుగురిని ఎంపిక చేయడంపై గ్రామస్తులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు అభినందిస్తున్నారు.

# రోడ్డు విస్తరణ పనులకు సహకరించాలి



**మంచిర్యాల, జనవరి 13 (ప్రభాత సమాచారం)**
రోడ్డు విస్తరణ పనులకు వ్యాపారస్తులు సహకరించాలని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు. సోమవారం పట్టణంలో రోడ్డు విస్తరణ పనులను పరిశీలించారు. మార్కెట్ ఏరియాలో రోడ్డు వెడల్పులో కూల్చివేతలపై వ్యాపారస్తులు సహకరించాలన్నారు. మార్కెట్ రోడ్డు, మెయిన్ రోడ్డు, శ్రీనివాస టాకీస్, వాటర్ ట్యాంక్ రోడ్లను భూగర్భ మురికి కాలువలు, ఫుట్ పాత్ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ఫిబ్రవరిలో పనులను ప్రారంభించి జూన్ వర్షాకాలంలోపు నిర్మాణాలు పూర్తి చేసే విధంగా పనులను వేగవంతం చేయనున్నట్లు తెలిపారు. వ్యాపార ప్రాంతాల్లోని రోడ్డు విస్తరణ భూగర్భ మురికి కాలువల ప్రణాళికను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా అభినందించినట్లు ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు. భూగర్భ మురికి కాలువలు కేబుల్ వ్యవస్థ ఏర్పాటు లో భాగంగా ముఖ్యమంత్రి రాష్ట్రంలోని పలు మున్సిపాలిటీలలో ఇదే ప్రణాళిక అమలు చేస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారని తెలిపారు. పట్టణ వ్యాపార వర్తకులతోపాటు ప్రజలు మంచిర్యాల అభివృద్ధికి సహకరించాలని ఇవ్వరు అభివృద్ధికి ఆటంకం కలిగించవద్దని కోరారు. అనంతరం మంచిర్యాల పట్టణంలో గోదావరి నది ప్రాంతంలో నిర్మించే మహాప్రస్థానం నిర్మాణ పనులను పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలు పాటించాలని గుత్తేదారులకు సూచించారు. అధికారులు దగ్గరుండి పనులు వేగవంతం చేసేలా చూడాలన్నారు. నిర్మాణ పనుల్లో జాప్యం జరగకుండా చూడాలన్నారు. అదేవిధంగా కార్మికులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పండుగ పర్వదినాన ప్రజలందరూ నిండు ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యుల సందడి మధ్య పండుగను సంతోషంగా జరుపుకోవాలని ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.



# సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించాలి

## ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖాడే ఉత్తం

**ఇంద్రవెల్లి, జనవరి 13 (ప్రభాత సమాచారం)**
భారతదేశం భిన్న సంస్కృతి - సంప్రదాయాలకు నిలయమని ఇంద్రవెల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖాడే ఉత్తం అన్నారు. సోమవారం ఇంద్రవెల్లి మండలంలోని దస్నాపూర్ గూడ గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముంగ్సాజీ రైతు సంఘం, ఎకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంద్రవెల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖాడే ఉత్తం మాట్లాడుతూ... తరాలు మారుతున్న కొద్దీ సంస్కృతిని మరిచిపోతున్నామని, నేటి తరం యువతి యువకులు సంస్కృతి సంప్రదాయాలను కాపాడి భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అనంతరం ముగ్గుల పోటీలలో గెలుపొందిన మహిళలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పోటే శోభాబాయి, ఏకలవ్య ఫౌండేషన్ ట్రస్ట్ మెంబర్ ఆర్. దిగంబర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చాహకటి మాణిక్ రావు,మాజీ సర్పంచ్ కేశవరావు,గ్రామపటేల్ యశ్వంత రావు, ప్రాజెక్ట్ మేనేజర్ గారులే సంతోష్,కాంగ్రెస్ పార్టీ నాయకుడు సోన్ కాంబ్లే జితేందర్,పెందూర్ బందు పటేల్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ఎంపీతో 'కంది' ఆత్మీయ భేటీ

**ఆదిలాబాద్, జనవరి 13 (ప్రభాత సమాచారం)**
మాజీ ఎంపీ సోయం బాపురావుతో కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాస రెడ్డి ఆత్మీయంగా భేటి అయ్యారు. బీజేపీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత మొదటి సారిగా సోయం బాపురావును ఆయన నివాసానికి కాంగ్రెస్ శ్రేణులతో వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించి పార్టీలోకి గ్రాండ్ వెల్‌కం చెప్పారు. పలు అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లోక ప్రవీణ్‌రెడ్డి దేరా కృష్ణారెడ్డి, నరేష్ రెడ్డి మైనార్టీ నాయకులు షకీల్, రఫీక్ ఉన్నారు.







### అంగరంగ వైభవంగా

# గోదారంగనాథుల కల్యాణం

**దండేపల్లి, జనవరి 13 (ప్రభాత సమాచారం)**
భోగి పండుగ పర్వదినం, ధనుర్మాస వ్రతంలో భాగంగా గూడెం సత్యనారాయణస్వామి ఆలయంలో సోమవారం గోదా రంగనాయక స్వామి(గోదాదేవి)కల్యాణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ వ్యవస్థాపక కుటుంబ సభ్యులు ముఖ్య అర్చకులు గోవర్ధన రఘుస్వామి, సంపత్‌స్వామి, వేదపండితులు నారాయణశర్మ, భరత్‌శర్మ ఆధ్వర్యంలో కల్యాణం ఘనంగా జరిపించారు. స్వామికి పుష్పాలతో ప్రత్యేక అలంకరణ చేసి నిత్యపూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్, భక్తులు కల్యాణ వేడుకల్లో పాల్గొన్నారు. నస్పూర్‌లోని గోదావరి కాలనీ వేంకటేశ్వర ఆలయంలో గోదారంగనాథుల కల్యాణం వైభవంగా జరిగింది. ఆలయ ప్రధానార్చకులు సముద్రాల లక్ష్మణాచార్యులు, వెంకటరమణాచార్యుల, నరేష్‌చార్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆలయ కమిటీ, వికాస తరంగిణి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. కళ్యాణం అనంతరం భక్తులు స్వామి దర్శించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేంసాగర్‌రావు గోదారంగనాథుల స్వామిలను దర్శించారు. ఆలయ కమిటీ, వికాస తరంగిణి సభ్యులు డీసీసీ అధ్యక్షురాలును సన్మానించారు. మంచిర్యాల పట్టణంలోని గోదావరి నది తీరంలో గల గౌతమేశ్వరాలయం రమా సహిత సత్యనారాయణ స్వామి సన్నిధిలో గోదాదేవి కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించారు. ఆలయ ఫౌండర్ గోపగాని శ్రీధర్, పోగ్రాం చైర్మన్ శ్రీనివాస్, వాసవీ క్లబ్ రీజియన్ చైర్మన్ వంశీకృష్ణ, సెక్రెటరీ ప్రవీణ్, సత్యనారాయణ, సురేందర్, మహేష్, సత్యనారాయణ, రాజేంద్రప్రసాద్ భక్తులు పాల్గొన్నారు. మందమర్రి పట్టణంలోని వేంకటేశ్వరాలయంలో సోమవారం రాత్రి గోదాదేవి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ పండితులు అనంతాచార్యులు ఆధ్వర్యంలో కల్యాణం ఘనంగా జరిగింది. జీఎం దేవేందర్ దంపతులు, ఎస్‌వోటూ జీఎం విజయ్ ప్రసాద్ దంపతులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు పండితులు తీర్థ ప్రసాదాలను అందజేశారు. చెన్నూరు పట్టణంలోని జగన్నాథస్వామి ఆలయంలో గోదాదేవి రంగనాథుల కళ్యాణాన్ని కన్నుల పండగగా నిర్వహించారు. భాజభజంత్రీలు, మంగళవాయిద్యాలు, భక్తుల కోలాహలం నడుమ కల్యాణం కమనీయంగా జరిగింది. ఆలయ అర్చకులు మోహనాచారి ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేశారు. అర్చకులు అజయ్‌చారి, అనిల్, భక్తులు పాల్గొన్నారు

**కాగజ్‌నగర్‌లో...**
కాగజ్‌నగర్ ఆర్ఆర్‌వో కాలనీలోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం శ్రీ గోదాదేవి రంగనాథస్వామి కల్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. వేద పండితుడు నరహరిశర్మ ఆధ్వర్యంలో కల్యాణాన్ని నిర్వహించారు. పల్లకి సేవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎస్పీఎం జీఎం ఎంఎస్ గిరి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు, దాతలు, ఆయా వార్డులకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

**బాజీరావు బాబా సప్తాహ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి జోగురామన్న**

**ఆదిలాబాద్, (ప్రభాత సమాచారం)**
ప్రతి ఒక్కరూ సన్మార్గంలో నడవాలని మాజీ మంత్రి జోగు రామన్న సూచించారు. ఆదిలాబాద్ రూరల్ మండలంలోని పిప్పల్‌దరి గ్రామంలో నిర్వహిస్తున్న బాజీరావు బాబా సప్తాహ కార్యక్రమంలో మాజీ మంత్రి జోగు రామన్న సోమవారం పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత ఆధ్యాత్మిక మార్గంలో నడవాలన్నారు. సప్తాహ కార్యక్రమంలో నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు తదితరులున్నారు.



## వేలాలలో గట్టు మల్లన్న గుట్టమీద గిరి ప్రదక్షిణ



**జైపూర్, జనవరి 13 (ప్రభాత సమాచారం)**
వేలాల గ్రామంలో గట్టు మల్లన్న గుట్టమీద సోమవారం చిలుకూరి బాలాజీ శివాలయం ప్రధాన అర్చకులు సురేష్ ఆత్మరాం మహారాజ్ ఆధ్వర్యంలో గిరి ప్రదక్షిణ నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చారు. మంచి ర్యాల బస్టాండ్ నుంచి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించడంతో వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చి గిరి ప్రదక్షిణలో పాల్గొన్నారు. శ్రీరామ పాదుకలతో భక్తులు గిరి ప్రదక్షిణ చేశారు. భక్తుల శివనామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## అవుట్ సోర్సింగ్ కార్మికుల వినూత్న నిరసన

**బెల్లంపల్లి, జనవరి 13 (ప్రభాత సమాచారం)**
సమస్యలు పరిష్కరించాలని సోమవారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులు ఆకులు తింటూ నిరసన తెలిపారు. సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రమణ, రంజిత్ కుమార్‌లు మాట్లాడుతూ ఆసుపత్రిలో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ కార్మికులకు యూనిఫాం, గుర్తింపు కార్డులు ఇవ్వడం లేదని, వేతనాల చెల్లింపుల విషయంలో అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. ఈ విషయం అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే అధికారులు స్పందించి పెండింగ్‌లో ఉన్న 5 నెలల వేతనాలను చెల్లించడంతో సమస్యలను పరిష్కరించాలని కోరారు. లేకుంటే ఈ నెల 20న కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తామని పేర్కొన్నారు. శ్రీనివాస్, దేవదాస్ పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వారికి సన్మానం

**బెజ్జూర్, జనవరి 13 (ప్రభాత సమాచారం)**
కొమరం భీం జిల్లా బెజ్జూరు మండల కేంద్రంలోని ఆదివాసి భవనం నందు ఆదివాసి సమాజంలో ఉన్నటువంటి నూతనంగా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన ఆదివాసి యువతి యువకులకు బెజ్జూరు మండల ఆదివాసి సమాజం తరపున ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం ఆదివాసీ నాయకులు మాట్లాడుతూ సమాజానికి కృషి చేస్తూ ఆదివాసి సమాజ అభివృద్ధికి పాటుపడాలని ఆదివాసి యువత వీరిని ఆదర్శంగా తీసుకోవాలని యువత ముఖ్యంగా చెడు వ్యసనాలకు పాల్పడకుండా ఉండాలని విద్యార్థి విద్యార్థులు వివిధ శాఖలలో ఉద్యోగాలు సాధించాలని వారు అన్నారు. ఈ సందర్భంగా ఆసిఫాబాద్ కొమరం భీం జిల్లా ఆదివాసి ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు తలండి లక్ష్మణ్ సార్ మాట్లాడుతూ పోలీస్ శాఖ ఉద్యోగాలు గాని డీఎస్సీ ఉద్యోగాలకు కానీ గ్రూప్స్ మరియు సివిల్స్ సంబంధించిన హైలీ స్టాండర్డ్ బుక్స్ అన్నీ కూడా మన బెజ్జూరు మండలంలోని ఆదివాసి భవన్లో ఏర్పాటు చేయిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంఘాల నాయకులు బెజ్జూర్ మండల ఆదివాసి గౌరవ అధ్యక్షులు సిడం సకారం, మండల అధ్యక్షులు కోరేత తిరుపతి, కొలవార్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆత్రం బక్కయ్య, బెజ్జూరు మండల కోలవార్ ఉపాధ్యక్షులు మానపల్లి మల్లేష్, ఆదివాసి బెజ్జూర్ మండల మహిళా అధ్యక్షురాలు ఏనుక అమృత , బెజ్జూరు మండల మహిళా గౌరవ అధ్యక్షురాలు పెద్దల సుగుణ, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు పోరిశెట్టి శ్రీదేవి, ఆదివాసి మహిళా మండల కార్యదర్శి పోరిశెట్టి పద్మ, బెజ్జూరు మండలం మాజీ జెడ్పీటీసీ పంద్రం పుష్పలత, పేసా జిల్లా ఉపాధ్యక్షులు కొడప విశ్వేశ్వర్ ఆదివాసి నాయకులు, ఏనుక శంకర్, తొర్రెం బానయ్య, మెస్రం రాజారాం, సోయం చిన్నన్న, తలండి మధుకర్, మాజీ ఎంపీటీసీ ఆత్రం సాయి, ఆదివాసి ఉపాధ్యాయ సంఘం నాయకులు. చింతపురి రాజారాం, తలండి రాములు, వెంకటేష్ పాల్గొన్నారు.



## క్రీడలలో గెలుపు ఓటములు సహజం : రాథోడ్ రితేష్




**ఇంద్రవెల్లి, జనవరి 13 (ప్రభాత సమాచారం)**
ఆటల పోటీలలో గెలుపు ఓటములు సహజమని బీజేపీ రాష్ట్ర నాయకుడు రాథోడ్ రితేష్ అన్నారు. సోమవారం ఇంద్రవెల్లి మండలంలోని ఎమాయికుంట గ్రామంలో మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ స్మారకార్థం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలు నేటితో విజయవంతంగా ముగిశాయి.ఈ సందర్భంగా గెలుపొందిన క్రికెట్ జట్లకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను బిజెపి జిల్లా అధ్యక్షుడు పతంగే బ్రహ్మానంద్‌తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకుడు రితేష్ రాథోడ్ మాట్లాడుతూ. క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం పెరుగుతుందని, యువకులు చదువులతో పాటు క్రీడారంగంలో రాణించాలన్నారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు అరెల్లి రాజలింగు, సురేష్ మహారాజ్,ఓబీసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు దేవు పూజే మారుతి, మహిళ మోర్చా మండల అధ్యక్షురాలు రాధిక రాథోడ్, దీపక్ సింగ్ శేకావత్, లఖన్ పాల్గొన్నారు.

## ఘనంగా ఆత్రం వంశీయుల పెద్ద దేవుడి ఉత్సవాలు

**సిర్పూర్ (యు), జనవరి 13 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలో సిర్పూర్‌కార్ ఆత్రం వంశీయుల పెర్సాపేన్(పెద్ద దేవుడు) ఉత్సవాలు మూడు రోజులుగా ఘనంగా కొనసాగుతున్నాయి.సోమవారం పెద్ద దేవుడికి గంగాజలంతో అభిషేకం చేశారు. నైవేద్యం సమర్పించారు. అందరు సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నారు. మంగళవారం ముగింపు కార్యక్రమం నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. మండల కేంద్రంలోని ఖాతీగూడలోని సేడ్మకి వంశీయులు, చందేకార్ ఆత్రం వంశీయుల పెర్సాపేన్ మహా పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీమార్కెట్ కమిటీ చైర్మన్ ఆత్రం భగవంత్‌రావు, ఆత్రం వంశీయుల కులగురువు ఆత్రం లింబారావు కటోడ పాల్గొన్నారు.





## సీఎం సహాయనిధి చెక్కు అందజేత

**బెజ్జూర్, జనవరి 13 (ప్రభాత సమాచారం)**

బెజ్జూర్ మండల కేంద్రానికి చెందిన కావిడే సుమలత రమేష్ కు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కును సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు ఆదేశాల మేరకు సోమవారం ఇంటికి వెళ్లి లబ్ధిదారుకు బిజెపి నాయకులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సామల తిరుపతి, మెస్రం రాజారాం ,అన్నారం తిరుపతి, ఏలేశ్వరం రమేష్ ,పొన్న ప్రవీణ్, ఎర్రోజు శ్రీనివాసచారి అయ్యవారు తదితరులు పాల్గొన్నారు.

## వేతనాలు రాక ఇబ్బందులు..

**మందమర్రి, జనవరి 13 (ప్రభాత సమాచారం)**

ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్నామని ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఈద లింగయ్య పేర్కొన్నారు. నవంబర్ నుంచి జనవరి వరకు వేతనాలు రాలేదని, పండగ పూట పస్తులుండాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వం వెంటనే వేతనాలను విడుదల చేయాలని కోరారు.

## కుక్కల దాడిలో గొర్రె మృతి..



**బోథ్ (ఆదిలాబాద్), జనవరి 13 (ప్రభాత సమాచారం)**

కుక్కల దాడిలో గొర్రె మృత్యువాత పడిన ఘటన సోమవారం బోథ్ మండలం దన్నూర్(బి)లో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన షేక్ పెద్ద మోహినుద్దీన్‌కు చెందిన గొర్రెపై కుక్కలుదాడ చేశాయి. గొర్రె విలువ సుమారు రూ. 12 వేలు ఉంటుందని బాధితుడు వాపోయాడు. సంబంధిత అధికారులు న్యాయం చేయాలని కోరారు. గ్రామంలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని నివారణ చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## మౌలిక వసతులు కల్పనకు కృషి



**బజార్‌హత్నూర్, జనవరి 13 (ప్రభాత సమాచారం)**

బజార్హత్నూర్ మండలంలోని చింతకర్ర, కొత్తగూడ, అందుగూడ గ్రామాల్లో ఏఐసీసీ విచార్ విభాగ్ తెలంగాణ స్టేట్ కన్వీనర్ అరుణ్ కుమార్ సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో తుల సుభాష్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో దుప్పట్లు, పిల్లలకు నోట్ బుక్స్, పెన్నులను పంపిణీ చేశారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని అరుణ్ హామీ ఇచ్చారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నేతలున్నారు.

## బుగ్గ ఆలయంలో సివిల్ జడ్జి పూజలు

**బెల్లంపల్లి, జనవరి 13 (ప్రభాత సమాచారం)**

సంక్రాంతి భోగి పర్వదినాన్ని పురస్కరించు కొని బెల్లంపల్లి బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం ద్రాభిషేకం నిర్వహించారు. ఆసిఫాబాద్ ఆసి ఫాబాద్ జిల్లా సీనియర్ సివిల్ జడ్జి యువరాజ్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మాసాడి శ్రీదేవి పాల్గొన్నారు.

# కాలు దువ్విన పందెం కోళ్లు..!



- జోరుమీదున్న పందెం రాయుళ్లు
- సరిహద్దుల్లో కాయ్ రాజా కాయ్..
- చేతులు మారిన లక్షలాది రూపాయలు
- పోలీసుల ప్రత్యేక నిఘా..
- పేకాట ఆడేందుకు ప్రత్యేక ఏర్పాట్లు

**మంచిర్యాల, జనవరి 13 (ప్రభాత సమాచారం)**

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జిల్లాలో కోడి పందాల జోరు కొనసాగుతోంది. జిల్లాలోని పలు ప్రాంతాల్లో పందేలు ఆడుతూ ఆదివారం పలువురు పందెం రాయుళ్లు పోలీసులకు పట్టుబడ్డారు. కోడి పందేల బెట్టింగులు జిల్లాలో జోరుగా సాగుతున్నాయి. అయితే కోళ్ల పందేల స్థావరాలపై రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసులు దృష్టి సారించారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో బెట్టింగులు సాగుతున్నాయన్న నిర్ధారణకు వచ్చిన అధికారులు దాడులు జరుపుతున్నారు.

**విస్తరిస్తున్న కోడి పందేలు....**

జిల్లాలో కోడి పందేల జోరు క్రమంగా విస్తరిస్తోంది. నెన్నెల, వేమనపల్లి, కోటపల్లి మండలం నాగంపేట, బొప్పారం, కన్నెపల్లి, జన్నారం, హాజీపూర్ మండలాల్లో కోడి పందేల స్థావరాలు ఉండగా పెద్ద ఎత్తున బెట్టింగులు సాగుతున్నట్లు తెలుస్తోంది. లక్షల రూపాయలు చేతులు మారుతున్నట్లు తెలు స్తోంది. ఈ నెల 12న కోటపల్లి మండలంలో జరిగిన పోలీ సు దాడుల్లో ఏడుగురు పందెం రాయుళ్లు పట్టుబడగా, 10 కోళ్లు, మొబైల్ ఫోన్లు, రూ.59వేలపై చిలుకు నగదు, నాలుగు బైకులను స్వాధీనం చేసుకున్నారు.

**పందెం కోళ్లకు వేలల్లో గిరాకీ....**

సంక్రాంతి పండుగ సందర్భంగా పందెం కోళ్లకు విపరీతమైన గిరాకీ ఏర్పడింది. గ్రామీణ ప్రాంతాల్లో కోళ్ల కొనుగోళ్లు అధికంగా జరుగుతున్నట్లు సమాచారం. ప్రత్యేక ఆహార పదార్థాలతో పెంచుతున్న కోళ్ల పెంపకం దారులు ఒక్కో పుంజుకు రూ.3 వేల నుంచి 10వేల వరకు విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. బెట్టింగులు పెద్ద మొత్తంలో జరుగుతుండగా ఆ మేరకు కోళ్లపై పెట్టుబడి పెట్టేందుకు పందెం రాయుళ్లు వెనుకడుగు వేయడం లేదని తెలుస్తోంది.

**పోలీసుల ఉక్కుపాదం....**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కోడి పందేల స్థావరాలపై టాస్క్‌ఫోర్స్, సివిల్ పోలీసులు దాడులు జరుపుతున్నారు. కోటపల్లి మండలంలోని ప్రాణహిత సరిహద్దు గ్రామాల్లో కోడి పందేలు జోరుగా సాగుతుండగా, స్థావరాలపై పోలీసులు దాడులతో వెలుగులోకి వచ్చాయి. ప్రాణహితతీరం వెంట తెలంగాణ, మహారాష్ట్రలకు చెందిన వ్యక్తులు ప్రత్యేకంగా స్థావరాలు ఏర్పాటు చేసుకుని పందెం కాస్తున్నట్లు సమాచారం. భీమారం మండలం ఆరెపల్లి గ్రామానికి చెందిన పలువురు వ్యక్తులను గతంలో కోడి పందాలు ఆడిన సంఘటనలో పోలీసులు తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. జిల్లా వ్యాప్తంగా పలు చోట్ల కోడి పందెం స్థావరాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. స్థావరాలపై దాడులు నిర్వహించడంతోపాటు పాత నేరస్థులను బైండోవర్ చేయడం ద్వారా కోడి పందాలను నివారించేందుకు చర్యలు చేపడుతున్నారు. అయినా పోలీసుల కళ్లుగప్పి పందెం రాయుళ్లు తమ పనిని కానిస్తున్నారు.

**కోడి పందేలు నేరం : మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్**

సంక్రాంతి పండుగ పేరుతో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఉపేక్షించేదిలేదు. కోళ్ల పందాలు ఆడటం చట్ట విరుద్ధం. పందేలు కాసే వారు జైలుకు వెళ్లక తప్పదు. పందెం రాయుళ్ల ఆటకట్టించేందుకు ప్రత్యేక పోలీసు పార్టీలు అప్రమత్తంగా ఉన్నాయి. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా సరే శిక్ష తప్పదు. పాత నేరస్థులను ముందస్తు బైండోవర్ చేయడం ద్వారా కోడి పందాలను నివారించే చర్యలు చేపడుతున్నాం.

## ఆటో, ఆర్టీసీ బస్సు ఢీ

### ప్రయాణికులకు తీవ్ర గాయాలు

**జన్నారం, జనవరి 13 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలోని ఆంధ్ర కలని దగ్గర మంచిర్యాల నుండి నిర్మల్ వైపు వెళ్తున్న నిర్మల్ డిపోకి చెందిన బస్సు ముందుగా వెళ్తున్న ఆటోని ఓవర్ టేక్ చేయబోయి వెనుకాల నుండి ఆటోను ఢీ కొట్టడంతో ఆటో బోల్తా పడింది. ఆటోలో ప్రయాణిస్తున్న కిష్టాపూర్ గ్రామానికి చెందిన గంగవ్వ తలకు గాయం అయినట్టు, ఎ స్రవంతి, హర్షిక అనే వారికి స్వల్ప గాయాలు కాగా ఆటో డ్రైవర్ తిరుపతికి కాలు విరిగినట్టు 108 సిబ్బంది కిషన్, రాజు తెలిపారు.

## కలవరం రేపుతున్న చిరుత పులుల సంచారం



**ఆసిఫాబాద్, జనవరి 13 (ప్రభాత సమాచారం)**

ఆసిఫాబాద్ జిల్లాలో చిరుత పులుల సంచారం కలవరం రేపుతోంది. కెరమెరి మండలంలోని నిషాని, ఇందాపూర్,కరంజీ వాడ అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ట్రాకింగ్ కెమెరాలకు సోమవారం రెండు చిరుతపులులు చిక్కినట్లు కెరమెరి ఫారెస్ట్ రేంజ్ అధికారి మజారుద్దీన్ తెలిపారు. పరిసర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఒంటరిగా వ్యవసాయ పనులకు వెళ్లొద్దని హెచ్చరించారు. ప్రజలు మాత్రం చిరుత పులుల సంచారం నేపథ్యంలో భయంతో వణికిపోతున్నారు.

## తెలంగాణ సమరయోధులకు పింఛను ఇవ్వాలి

**బెల్లంపల్లి, జనవరి 13 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ రాష్ట్ర తొలి దశ ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన, జైలు జీవితం గడిపి చనిపోయిన సమరయోధుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్, ఇతర రాయితీలు అమలు పర్చాలని తెలంగాణ సమరయోధులు డిమాండ్ చేశారు. బెల్లంపల్లి ప్రెస్‌క్లబ్‌లో సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర హైకోర్టు గత ఏ దాది డిసెంబర్ 27న ఇచ్చిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని సమరయోధులు జంజిరాల రాజన్న, కంకటి ఎం సత్యనారాయణ, జాగటిబాపు, జహంగీర్ పాష, గోసికలక్ష్మీ లు మాట్లాడారు. జార్ఖండ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో అక్కడి సమరయోధుల, కుటుంబాలకు పెన్షన్, ఇతర రాయితీలు అమలుచ రుస్తున్నట్లు పేర్కొన్నారు. ఈవిషయంపై తెలంగాణ సమర యోధుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, హైకోర్టు న్యాయ వాది నల్మాసు స్వామి రాష్ట్ర హైకోర్టు లో కేసు వేసి 196 మంది సమరయోధులు పక్షాన పోరాడి విజయం సాధించి నట్లు తెలిపారు. రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే అమలుపరిచి తెలంగాణ సమరయోధులకు రాయితీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణరాష్ట్ర సాధన తొలి ఉద్యమంలో బెల్లంపల్లి పట్ట పట్టణానికి చెందిన అనేక మంది పాల్గొని ప్రాణాలర్పించడ మేకా కుండాజై లుజీవితం గడిపారని గుర్తు చేశారు. తెలంగాణ తొలి దశ ఉద్యమంలో కాకా గడ్డం వెంకట స్వామి స్ఫూర్తి తో బెల్లంపల్లి నుంచి నాగయ్య, సాయన్అలీ, గోలి రామయ్యల నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రసాధన కోసం పోరాడినట్లు తెలిపారు. తామంతా ప్రస్తుతం నిస్సహాయస్థితి లోకటిక పేదరికంలో జీవనం సాగిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈసమావేశంలో తెలంగాణ సమరయోధులు పంగ బొందాలు, తోకల లింగయ్య, జెరిపోతులమొగిలి, ముది గొండ సత్యనారాయణ సమరయోధుల కుటుంబీకులు కాస యాదగిరి, ఈట అశోక్ పాల్గొన్నారు.



# పసుపు బోర్డుకు గ్రీన్ సిగ్నల్

- దశాబ్దాల కల నెరవేరిన వేళ..
- నిజామాబాద్ జిల్లాలో ఏర్పాటు ప్రధాని మోడీ గ్రీన్ సిగ్నల్
- నేడు వర్చువల్‌గా ప్రారంభించన్ను కేంద్ర పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్
- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రైతులకు చేకూరనున్న లబ్ధి
- పసుపు బోర్డుతో చేకూరనున్న ప్రయోజనం
- పెరగనున్న దిగుమతులు
- పసుపు బోర్డు ప్రకటనతో రైతుల సంబురాలు

(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)

దశాబ్దాల రైతుల కల నెరవేరింది. ఏళ్లుగా రైతులు ఎదురు చూస్తున్న ప్రకటన వచ్చేసింది. ప్రధాని మోదీ జాతీయ పసుపు బోర్డు ప్రకటన చేయడం అన్నదాతల్లో ఎనలేని ఆనందాన్ని నింపింది. గత ఎన్నికల ముందు పసుపు బోర్డు కోసం రైతులు వివిధ రూపాల్లో ఆందోళనలు చేశారు. పార్లమెంటు ఎన్నికల్లో ఏకంగా నామినేషన్లు సైతం వేశారు. పసుపు బోర్డు ఏర్పాటు చేయిస్తానని రైతులకు బాండ్ రాసిచ్చిన ధర్మపురి అర్వింద్ ఎంపీగా గెలిచాడు. చివరకు బోర్డు ప్రకటన రావడం.. మాట నిలబెట్టుకున్నట్టు కాగా.. పార్టీ ఉత్తర తెలంగాణలో బలపడుతుందని బీజేపీ శ్రేణులు భావిస్తున్నాయి. రాష్ట్రంలో పసుపు పంట పేరు చెబితే నిజామాబాద్ జిల్లానే గుర్తొస్తుంది. దశాబ్దాలుగా ఇక్కడి రైతులు పసుపు పంట సాగు చేస్తూ ప్రత్యేక గుర్తింపు పొందారు. రాష్ట్రంలో ఉన్న ఏకైక పసుపు మార్కెట్ సైతం ఇందూరులోనే ఉంది. ఏటా నిజామాబాద్ మార్కెట్‌కు ఆరు లక్షల క్వింటాళ్లకు పైగా పసుపు పంట రైతులు తెస్తుంటారు. నిజామాబాద్‌తో పాటు జగిత్యాల, నిర్మల్, వరంగల్ జిల్లాల్లో పసుపు పంట సాగవుతున్నా.. నిజామాబాద్‌లోనే అత్యధికంగా 35 వేలకు పైగా ఎకరాల్లో పండిస్తున్నారు. పసుపు పంట సాగు చేస్తే బంగారం పండించినట్లేనని రాష్ట్రంలో రైతులు చెప్పుకునే మాట. అందుకు తగ్గట్టే 2011లో తులం బంగారం 16 వేలు ఉంటే.. క్వింటా పసుపు అదే ధర పలికింది. అలాంటి స్థితి నుంచి క్రమంగా మద్దతు ధర పడిపోయి రైతులు నష్టాలు చవిచూశారు. 2018 ఎన్నికలకు ముంగిట పసుపు రైతులు పెద్ద ఎత్తున ఉద్యమించారు. వివిధ రూపాల్లో నిరసనలతో హోరెత్తించి పసుపు బోర్డు ఏర్పాటుతో పాటు మద్దతు ధర కల్పించాలని నినదించారు. పసుపు బోర్డు కోసం రైతులు పోరాటం ఉద్ధృతం చేసిన తరుణంలో వచ్చిన పార్లమెంట్ ఎన్నికలను అస్త్రంగా చేసుకున్నారు. 2019 ఎంపీ ఎన్నికల్లో 178 మంది రైతులు బరిలో దిగి లక్ష ఓట్లు సాధించారు. అదే సమయంలో బీజేపీ జాతీయ నాయకులు పసుపు బోర్డు ఇస్తామని హామీ ఇచ్చారు. కమలం అభ్యర్థిగా ఉన్న ధర్మపురి అర్వింద్ పసుపు బోర్డు తెస్తానని లేకుంటే రాజీనామా చేస్తానని రైతులకు బాండ్ పేపర్ రాసిచ్చారు. ఆ పోలింగ్ పోరులో అర్వింద్.. ఘన విజయం సాధించారు. ఆ తర్వాత సుగంధ ద్రవ్యాల సంస్థ విస్తరణ కేంద్రాన్ని సాధించారు. జాతీయ పసుపు బోర్డు ప్రకటనపై నిజామాబాద్ ఎంపీ అర్వింద్ హర్షం వ్యక్తం చేశారు. సహకరించిన బీజేపీ జాతీయ నేతలకు కృతజ్ఞతలు తెలిపారు.

నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటుతో ఉమ్మడి జిల్లా రైతాంగానికి భారీగా ప్రయోజనాలు చేకూరనున్నాయి. నిజామాబాద్ జిల్లా తర్వాత అత్యధికంగా పసుపు పండించే జిల్లాగా నిర్మల్‌కు పేరు ఉంది. ఆదిలాబాద్, మంచిర్యాల జిల్లా ల్లోనూ పసుపు పంటను గణనీయంగానే పండిస్తారు. ఈ ప్రాంతంలో ప్రత్యేక సుమారు 20 నుండి 30 వేలకు పైగా ఎకరాల్లో పసుపు పండిస్తారు. పసుపు పండించే రైతులు పంటను అమ్ముకునేందుకు అనేక అవస్థలు పడేవారు. గతంలో నిజామాబాద్ మార్కెట్ కు తరలించి అమ్మినప్ప టికీ రైతులకు ఆశించిన స్థాయిలో మద్దతు ధర దక్కేది కాదు. మహారాష్ట్రలోని సాంగ్లీ మార్కెట్ తీసుకువెళ్లి అన్ని పరిస్థితి ఉండేది. తాజాగా పసుపు బోర్డు ఏర్పాటుతో నిర్మల్ లోనే భారీ మార్కెట్ సౌకర్యం అందుబాటులోకి రానంది. నిర్మల్ తో పాటు బైంసా, ఖానాపూర్ బోత్ ఆదిలాబాద్ మార్కెట్ యార్డుల్లో కొనుగోలు కేంద్రాలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. మరోవైపు పసుపు విత్తన శుద్ధి కర్మా గారాలు, కోల్డ్ స్టోరేజీలు, ఇతర పసుపు సంబంధిత పరిశ్ర మలు భారీగా ఏర్పాటు అయ్యే వీలుంది. ప్రపంచ దేశాల్లోనే అత్యధికంగా పసుపు పండించే దేశాల్లో ఒకటైన భారత్ 62 శాతం మేర విదేశాలకు పసుపు ఎగుమతులు చేస్తున్నది. దీంతో ఈ ఎగుమతులు మరింత పెరిగే అవకాశం ఉంది. మరోవైపు పసుపు ఆదారిత ఆయుష్ మందుల పరిశ్రమలు, ఫార్మసిటికల్ కంపెనీలు కూడా ఏర్పాటు అయ్యే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అన్నింటికీ మించి రైతులు పండించే పసుపు ధర ఖరారు విషయంలో స్థానిక జాతీయ పసుపు బోర్డు ఖరారు చేసే అవకాశం ఉన్న నేపథ్యంలో ఈ ప్రాంత రైతులు గణనీయంగా లాభపడే అవకాశం ఉంది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రైతులు సంతోషంతో ఉన్నారు.









## జాతీయ పసుపు బోర్డు ఛైర్మన్‌గా
# పల్లె గంగారెడ్డి నియామకం



జాతీయ పసుపు బోర్డు ఛైర్మన్‌గా పల్లె గంగారెడ్డి నియమితులయ్యారు. మూ డేళ్ల పాటు ఆయన పదవిలో ఉండను న్నారు. రేపు జాతీయ పసుపు బోర్డు ప్రారం భోత్సవ కార్యక్రమం జరగను న్న నేపథ్యంలో.. నిజామాబాద్ కేంద్రంగా జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు చేస్తూ కేంద్రం సోమవారం కేంద్ర ప్రభుత్వం నోటిఫి కేషన్ విడుదల చేసింది. ఈ క్రమంలో గంగారెడ్డిని పసుపు బోర్డు ఛైర్మన్ గా నియ మిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని గత ఎన్నికల్లో బీజేపీ హామీ ఇవ్వగా.. తాజాగా పసుపు బోర్డు ఏర్పాటు చేస్తూ నోటిఫికేషన్ వెలువరించింది. దీనితో దశాబ్దాల పసుపు రైతుల కల నెరవేరింది.

# నాగోబా జాతరకు ఏర్పాట్లు ముమ్మరం

- మర్రిచెట్టు తదితర ప్రాంతాల్లో తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు
- ముత్నూర్ నుంచి కేస్లాపూర్ వరకు గల రహదారికి ఇరువైపులా మరమ్మతులు
- నాగోబా ఆలయ సమీపంలో హెలీప్యాడ్‌ను సిద్ధం
- జాతరకు ముందే అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని అధికారుల వెల్లడి..

ఇంద్రవెల్లి, జనవరి 13 (ప్రభాత సమాచారం)

ఈ నెల 28న నాగోబా జాతర షురూ కానుంది. ఇప్పటికే మెస్రం వంశీయుల గంగాజల సేకరణ పాదయాత్ర కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లను ముమ్మరం చేశారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో గోవడ్, కోనేరుకు రంగులు వేయడంతో పాటు మర్రిచెట్టు, జాతర నిర్వహణ స్థలం వద్ద పిచ్చిమొక్కల తొలగించే పనులు పూర్తి చేశారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో మెస్రం వంశీయులు బస చేయనున్న మర్రిచెట్టు తదితర ప్రాంతాల్లో తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. శాశ్వతంగా నిర్మించిన మరుగుదొడ్లు, స్నానపు గదుల మరమ్మతు పనులు కొనసాగుతున్నాయి. ముత్నూర్ నుంచి కేస్లాపూర్ వరకు గల రహదారికి ఇరువైపులా కోతకు గురైన ప్రాంతాల్లో మొరం పోసి బాగు చేశారు. అలాగే నాగోబా ఆలయ సమీపంలో హెలీప్యాడ్‌ను సిద్ధం చేశారు. జాతర ప్రారంభానికి వారం ముందే అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని అధికారులు పేర్కొంటున్నారు.






## వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో ప్రతిభ

**ఖానాపూర్, జనవరి 13 (ప్రభాత సమాచారం)**
సూర్యాపేట జిల్లా కోదాడలో ఈ నెల 10, 11, 12 తేదీల్లో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఓపెన్ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో మస్కాపూర్ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. యూత్ విభాగంలో విష్ణు 49 కేజీల పోటీల్లో సిల్వర్ మెడల్, 55 కేజీల జూనియర్స్ విభాగంలోనూ బ్రాంజ్ మెడల్ సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు నరేంద్రరావు, పీఈటీ ఇమ్రాన్ తెలిపారు. శివసాయి 67 కేజీల విభా గంలో సిల్వర్ మెడల్ సాధించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు.

## యువకుడి అదృశ్యం..

**నర్సాపూర్ (జి), జనవరి 13 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రానికి చెందిన ఒల్లెపు సాయన్న ఈ నెల 4న పని నిమిత్తం హైదరాబాద్‌కు వెళ్లాడు. మంగళవారం నుంచి ఆచూకీ లభించకపోవడంతో అతని తండ్రి ఒల్లెపు హనుమంతు సోమవారం కూకట్పల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు 7989883565 సమాచారం ఇవ్వాలన్నారు.

## గాలిపటం ఎగిరేస్తూ..
## బిల్డింగ్ పైనుంచి పడ్డ బాలుడు

**గుడిహత్నూర్, జనవరి 13 (ప్రభాత సమాచారం)**
పతంగి ఆట ఆ బాలుడి ప్రాణం మీదకు తెచ్చేలా చేసింది. వివరాల్లోకి వెళితే.. మండలంలోని ఇన్నర్గూడ గ్రామానికి చెందిన జాడి మురళి – విజేత దంపతు ల కుమారుడు వినయ్ స్థానిక ప్రభుత్వ పాఠశాలలో నాల్గో తరగతి చదువుతున్నాడు. సోమవా రం సాయంత్రం స్నేహితులతో కలిసి పక్కింటి బిల్డింగ్‌కి గాలిపటం ఎగురవేయడానికి వెళ్లాడు. ఈక్రమంలో ప్రమాదవ శాత్తు పైనుంచి కిందపడ్డాడు. వెంటనే కుటుంబ సభ్యులు రిమ్స్‌కు తరలించారు. తీవ్రగాయాలతో బాలుడు కోమాలోకి వెళ్లగా.. మెరుగైన చికిత్స కోసం హైదరా బాద్ తరలించాలని వైద్యులు సూచించారు.

## రైలు ఢీకొని వ్యక్తి మృతి

**రామకృష్ణాపూర్, జనవరి 13 (ప్రభాత సమాచారం)**
పట్టాలు దాటుతుండగా ఓ వ్యక్తిని రైలు ఢీ కొట్టడడంతో అక్కడికక్కడే మృతి చెందిన సం ఘటన రామకృష్ణాపూర్ రవీంద్రఖని రైల్వే స్టేషన్ పరి ధిలో చోటుచేసుకుంది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ కె.సం పత్ తెలిపిన వివరాల ప్రకారం గురువారం రవీంద్రఖని రైల్వే స్టేషన్ వద్ద పట్టాలు దాటుతుండగా రైలు ఢీ కొ నడంతో ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. స మాచారం అందుకున్న వెంటనే రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మం చిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## హత్య కేసులో ఇద్దరి రిమాండ్

**ముథోల్, జనవరి 13 (ప్రభాత సమాచారం)**
హత్య కేసులో ఇద్దరు నిందితులను రిమాండ్‌కు తరలిం చినట్లు ఎస్సై సంజీవ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముథోల్‌కు చెందిన కరుణ్ ఇటీవల హత్యకు గురికాగా అతని భార్య ఫిర్యాదు మేరకు మృతుని తండ్రి ఏఎస్సై రాందాస్, బావ కానిస్టేబుల్ అనిల్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## జాతీయ స్థాయి.. పోటీల్లో వెండి పతకం

**బోథ్ (ఆదిలాబాద్), జనవరి 13 (ప్రభాత సమాచారం)**
నేరడిగొండ మండల కేంద్రానికి చెందిన ఒరగంటి అక్షయ జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో వెండి పతకం సాధించింది. మెదక్ జిల్లాలోని 21వ సౌత్‌జోన్ పోటీల్లో రాణించి సాఫ్ట్‌బాల్ సౌత్ జోన్ తెలంగాణ జట్టుకు ఎంపికై ంది. పుదుచ్చేరిలో జరిగిన 21వ సౌత్ జోన్ సాఫ్ట్ బాల్ పురుషులు, మ హిళల చాంపియన్‌షిప్లో పాల్గొని ఫైనల్లో కేరళపై 2-3 తేడాతో తెలంగాణ జట్టు ద్వితీ య స్థానం కై వసం చేసుకుంది. ఇందులో పాల్గొన్న అక్షయ కీలక పాత్ర పోషించింది.




## ఆకులు తింటూ.. వినూత్న నిరసన

**బెల్లంపల్లి, జనవరి 13 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ 100 పడకల ఆసుపత్రిలో సోమవారం ఔట్‌సోర్సింగ్ కార్మికుల ఆకులు తింటూ వినూత్న నిరసన చేశారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఆసుపత్రి ప్రధాన ముఖద్వారం వద్ద ఔట్ సోర్సింగ్ కార్మికులు ఆందోళన చేశారు. సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ ఆస్పత్రిలో ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా విధులు నిర్వహిస్తున్న కార్మికులకు ఏజెన్సీ కాంట్రాక్టర్ ప్రభుత్వ జీవో నెంబర్ 60 ను అమలు చేయడం లేదని అన్నారు. ప్రతి నెల వేతనాలు పిఎఫ్ ఈఎస్ఐ చెల్లించడం లేదని విమర్శించారు. యూనిఫామ్ ఐడి కార్డులు ఇప్పటివరకు ఇవ్వలేదని తెలిపారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పలుమార్లు అధికారులకు వినతి పత్రాలు ఇచ్చామని, ఎలాంటి పరిష్కారం చూపట్లేదు అన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి కార్మి కులకు పెండింగ్లో ఉన్న ఐదు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. జీవోను అమలు చేయని ఏజెన్సీని బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు.

## గుత్పాలలో వైద్య శిబిరం



**నేరడిగొండ, జనవరి 13 (ప్రభాత సమాచారం)**
మండలంలో గుత్పాల గ్రామంలో కిడ్నీ సమస్యలతో బాధపడుతున్న వారికి చికిత్స నిమిత్తం సోమవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. 55 మందిని పరీక్షించారు. 18 మందికి రక్త నమూనా పరీక్షలు చేశారు. ఇందులో 19 మంది బీపీ, 8 మంది మధుమేహ బాధితులు ఉన్నట్లు గుర్తించినట్లు స్థానిక పీహెచ్సీ వైద్యాధికారి సద్దాం తెలిపారు. అలాగే గ్రామంలోని ఐదు చేతి పంపుల నుంచి నీటి శాంపిళ్లను సేకరించి నీటిపారుదల శాఖకు పంపించినట్లు పేర్కొన్నారు. అనంతరం గ్రామస్తులకు కిడ్నీ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే పీహెచ్సీలో సంప్రదించి చికిత్స పొందాలన్నారు. అలాగే గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం ఉందని, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పర్యటించినప్పుడు వ్యాధుల వివరాలను తెలియజేయాలని పేర్కొన్నారు. ఇందులో హెచ్ఈవో పవార్ రవీందర్, హెల్త్ అసిస్టెంట్లు సంతో ష్, సాయన్న, ఏఎన్ఎం కల్పన, ఆశ కార్యకర్తలు కమల, గంగామణి, గంగుబాయి తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన రాష్ట్రస్థాయి అండర్-13 ఫుట్‌బాల్ పోటీలు




**రామకృష్ణాపూర్, జనవరి 13 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్‌లోని సింగరేణి ఠాగూర్ స్టేడియంలో నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్రస్థాయి అండర్-13 బాలికల ఫుట్బాల్ పోటీలు సోమవారం ముగిశాయి. ఖేలో ఇండియా గేమ్స్‌లో భాగంగా నిర్వహించిన చాంపియన్‌షిప్ పోటీలు లీగ్ పద్ధతిలో నిర్వహించారు. తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ హకీంపేట్ జట్టు విజేతగా నిలువగా, ఉమెన్స్ ఫుట్బాల్ క్లబ్ హైదరాబాద్ జట్టు రెండో స్థానంలో నిలిచింది. ఆతిథ్య ఉమ్మడి ఆదిలాబాద్ జట్టు మూడో స్థానంలో నిలిచింది.

## అడవి అభివృద్ధి పనుల పరిశీలన



**కడెం, జనవరి 13 (ప్రభాత సమాచారం)**
కవ్వాల్ టైగర్ జోన్ నుంచి తరలించిన పాత మైసంపేట్ గ్రామాన్ని విజిలెన్స్ పీసీసీఎఫ్ ఏలూసింగ్ మేరు సోమవారం సందర్శించారు. పునరావాసంలో భాగంగా గ్రామాన్ని తరలించి, ఈప్రాంతంలోని 50 హెక్టార్లలో పెంచుతున్న గడ్డి క్షేత్రాలను పరిశీలించారు. అనంతరం కల్పకుంట వాచ్టవర్ను చేరుకుని బైనాక్యులర్స్‌తో పక్షులను వీక్షించారు. కార్యక్రమంలో ఎఫ్‌పీటీ శాంతారాం, విజిలెన్స్ డీఎఫ్‌ఓ ముకుందారెడ్డి, ఎఫ్ఎవో భవానీశంకర్, కల్లెడ డీఆర్వో ప్రకాశ్, ఎఫ్ఎస్ఓలు సురేందర్, వసంత్, పాండురంగ్, ఎఫ్బీవో సరిత పాల్గొన్నారు.

## గిరిజనులతో మమేకమై..



**కడెం, జనవరి 13 (ప్రభాత సమాచారం)**
విధి నిర్వహణలో నిత్యం బిజీగా ఉండే ఎస్పీ జానకీ షర్మిల, ఏఎస్పీ రాజేశ్వనాలు కుటుంబ సభ్యులతో కలిసి మండలంలోని మారుమూల అటవీ గ్రామం లక్ష్మీపూర్ను సోమవారం సందర్శించారు. గూడేనికి వచ్చిన ఎస్పీ, ఏఎస్పీలకు ఆదివాసీలు సంప్రదాయ వాయిద్యాలతో స్వాగతం పలికారు. ఆదివాసీ మహిళలతో కలిసి ఎస్పీ నృత్యం చేశారు. ఆదివాసీ యువత ఉన్నత చదువులు చదివి, ఉ ద్యోగాలు సాధించాలని సూచించారు. సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం కడెం ప్రాజెక్టును సందర్శించారు. బోటింగ్ చేశారు. వీరి వెంట సీఐ సైదారావు, ఎస్సై కృష్ణసాగర్‌రెడ్డి ఉన్నారు.

## అదృశ్యమైన వ్యక్తి
## మృతదేహం లభ్యం

**ఆదిలాబాద్, జనవరి 13 (ప్రభాత సమాచారం)**
ఈ నెల 10న అదృశ్యమైన పట్టణంలోని శాంతినగర్కు చెందిన బోంపల్లి నరేందర్ (30) మృతదేహం సోమవారం లభ్యమైనట్లు టూటౌన్ సీఐ కరుణాకర్‌రావు తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. ఈనెల 9న ఇంటి నుంచి బయలుదేరిన నరేందర్ ఆదిలాబాద్ పట్టణంలోని తాంసి బస్టాండ్ ప్రాంతంలో అతని తండ్రికి కనిపించాడు. మ రుసటి రోజు నుంచి కనిపించకుండా పోవడంతో కుటుంబ సభ్యులు తెలిసిన చోట్ల వెతి కినా ఆచూకీ లభించకపోవడంతో టూటౌన్లో ఫిర్యాదు చేశారు. జైనథ్ మండలంలోని పెన్ గంగలో శవమై తేలినట్లు వివరించారు. కేసు నమోదు చేసినట్లు సీఐ వివరించారు.

## కన్నులపండువగా గోదాదేవి
## రంగనాథుల కల్యాణం

**ఖానాపూర్, జనవరి 13 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని సుర్జాపూర్ గ్రామంలోని ఉత్తర తీరమున ప్రవహించు గోదా వరి తీరమున వెలిసిన పురాతనమైన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం రాత్రి వేద పండితులు చక్ర పాణి నర్సింహమూర్తి యజ్ఞాచార్యులు, ఆలయ ప్రధాన అర్చకులు ఆచార్య కోటపల్లి అనీష్, ఆలయ అర్చకులు ఆచార్య కోటపల్లి నితీష్ ఆధ్వర్యంలో శ్రీ గోదా దేవి రంగనాథుల కల్యాణ మహోత్సవం కనుల పండువగా జరిగింది. శ్రీగోదాదేవి రంగనాథుల కల్యాణ మహోత్సవానికి భారీగా భక్తులు తరలివచ్చారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ స భ్యు లు గాజుల శ్రీనివాస్, బక్కి కృష్ణ, వెంకన్న, వెంకట్రాములు, కిషన్, రాజన్న పాల్గొన్నారు.



# ఊరంతా శోభ

సంక్రాంతి రోజుల్లో ముగ్గులు / రంగవల్లులు ప్రధానం. ఇవి లేకుండా ఏ వాకిలీ మీకు స్వాగతం పలకదు. ఏ లోగిలీ ఆహ్వానించదు. భోగి మంటలు వేసుకుని.. చిన్నారులకు పండ్లు పోసి ఆశీర్వదించిన పెద్దలు.. ఉత్సాహంగా సంక్రాంతి జరుపుకుంటున్నారు. ఎక్కడెక్కడి నుంచో వచ్చిన కుటింబీకుల మధ్య... ఆనంద సంతోషాలతో.. అలనాటి ముచ్చట్లను పంచుకుంటూ, కొత్త రుచులు ఆరగిస్తూ.. సరదాగా గడిపేస్తున్నారు.

- ఆకర్శించే లోగిళ్లు
- మురిపించే గొబ్బెమ్మలు
- ఆకట్టుకునే రంగవల్లులు
- భోగి పళ్లు.. హరిదాసులు.. కీర్తనలు
- భోగిమంటలు.. గంగిరెద్దులు..
- ప్రత్యేకతల కలబోత సంక్రాంతి

## ముగ్గులు

రాళ్లు, రప్పలూ లేకుండా ఒక పద్ధతిలో అలకబడిన నేల, మేఘాలు లేని ఆకాశానికి సంకేతం. ఒక పద్ధతిలో పెట్టబడు చుక్కలు రాత్రి వేళ కనిపించే నక్షత్రాలకు సంకేతం. చుక్కలచుట్టూ తిరుగుతూ చుక్కలను గళ్ళలో ఇమిడ్చే ముగ్గు ఖగోళంలో ఎప్పుడికప్పుడు కనిపించే మార్పులకు సంకేతం. ఎంత పెద్దదైనా చిన్నదైనా ముగ్గు మధ్య గడిలో పెట్టే చుక్క సూర్య స్థానానికి సంకేతం. ఇంకొక దృక్పథంలో గీతలు స్థితశక్తికి (స్టాటిక్ ఫోర్స్), చుక్కలుగతిశక్తి (డైనమిక్ ఫోర్స్)కు సంకేతాలని, ముగ్గులు శ్రీ చక్ర సమర్పనా ప్రతీకలని శక్తి తత్త్వవేత్తలు అంటారు.. ఇక వివిధ ఆకారాలతోవేసే ముగ్గులు విల్లు ఆకారం పునర్వసు నక్షత్రానికీ, పుష్పం పుష్యమీ నక్షత్రానికీ పాము ఆకారం ఆశ్లేషకూ, మేక, ఎద్దు, పీత, సింహం, ఇలాంటివి మేష, వృషభ, మిధున, కర్కాటక రాసులకూ, తొమ్మిది గడుల ముగ్గు నవగ్రహాలుకూ సంకేతాలుగా చెబుతుంటారు.

## గొబ్బెమ్మలు

పెద్ద వయసు మహిళలు ముగ్గులు పెడుతుంటే చిన్న వయసు ఆడపిల్లలు ఆవు పేడతో చేసి పెట్టే గొబ్బెమ్మలు కృష్ణుని భక్తురాళ్ళైన గోపికలకు సంకేతం. ఈ ముద్దల తలమీద కనుపించే రంగుల పూలరేకులు, పసుపు కుంకుమలు ఆ గోపికలందరూ పుణ్య మహిళలకు సంకేతం. ఆ గోపికా మహిళల రూపాలకు సంకేతమే గోపీ, బొమ్మలు. గొబ్బెమ్మలు. మధ్య ఉండే పెద్ద గొబ్బెమ్మ గోదాదేవికి సంకేతం. సంక్రాంతి రోజులలో వీటి చుట్టూ తిరుగుతూ పాటలు పడుతూ నృత్యం చేసే బాలికలంతా కృష్ణ భక్తి తమకూ కలగాలని ప్రార్థిస్తుంటారు. దీనిని సందే గొబ్బెమ్మ అంటారు. గొబ్బెమ్మలు పొద్దున పూట ముగ్గులో ఉంచి, దానిపై గుమ్మడి పూలుతో అలంకారం చేస్తే చాలా అందంగా ఉంటుంది.

## గాలిపటాలు

సంక్రాంతి పండుగ పిల్లలందరికి చాలా ప్రత్యేకమైన పండుగ, పిల్లలు అరోజు పొద్దిన నుండి సాయంత్రం వరకు గాలిపటాలు ఎగురవేస్తూ గడుపుతారు.



## గంగిరెద్దు

ముందు వెనుకల చెరో ప్రమదునితో (శివ గణం) ఎత్తైన మూపురం శివలింగాకృతిని గుర్తుచేస్తూ శివునితో సహా తను సంక్రాంతి సంబరాలకు హాజరయ్యానని చెప్పే సంకేతం గంగిరెద్దు. ఆవు లేదా ఎద్దు ఇంటి ముందు ముగ్గులో నిలిచిందంటే ఆనేల ధర్మబద్ధ మైనదని అర్థం. ఆ నేల ఆవుకి సంకేతం, ఆనేల నుండి వచ్చిన పంటకు సంకేతం ముంగిట నిలిచిన వృషభం. మీరు చేసే దానమంతా ధర్మబద్ధమేనంటూ దాన్ని తాము ఆమోదిస్తున్నామని ఇంటింటికీ తిరుగుతుంటారు వృషభసహిత శంకర పరివారం.



## హరిదాసు

గొబ్బిళ్లతో ఇంటి ముందరి భాగాన్ని అలంకరించి హరిని కీర్తించే భక్తులకు సాక్షాత్ శ్రీకృష్ణుడే హరిదాసు రూపంలో వస్తాడని నమ్మకం. ఆయన తలమీద మంచి గుమ్మడి కాయ ఆకారంలో ఉండే ఓ పాత్ర గుండ్రముగా ఉండే భూమికి సంకేతం దాన్ని తలమీద పెట్టుకొని ఉండటం శ్రీ హరి అయిన తానే భూమిని ఉద్ధరిస్తున్నానని అని చెప్పే దానికి సంకేతం. హరినామ కీర్తన చేస్తూ రావడం తను ఏ భోగాలకూ లొంగనని, కేవలం హరినామ సంకీర్తనకే వచ్చే వాడిననీ తనకు తమపర భేదాలు లేవనీ అందుకే ప్రతి ఇంటికీ తిరుగుతూ వస్తాడనే సంకేతం.

## భోగిపళ్లు

భోగి పండ్లు అంటే రేగుపండ్లు. ఇది సూర్యునికి ప్రీతిపాత్రమైన పండుగ. సూర్యుని రూపం, రంగు, పేరు కలిగిన రేగుపండ్లతో నాణేలను కలిపి పిల్లల తలపై పోస్తారు. సూర్య భగవానుని అనుగ్రహం పిల్లలపై ప్రసరించి ఆరోగ్యం కలగాలనే సంకేతంతో ఇలా పోస్తారు.

## సంక్రాంతి విశేషాలు

- హిందువుల పండుగలలో సంక్రాంతి మాత్రమే సౌరగమనాన్ని అనుసరించి వస్తుంది.
- సంక్రాంతి ప్రతీ సంవత్సరం ఒకే తేదీన వస్తుంది. మిగిలిన పండుగలన్నీ భారతీయ సాంప్రదాయం ప్రకారం చాంద్రమానాన్ని అనుసరించి వస్తాయి.
- పవిత్రమైన ఉత్తరాయణ పుణ్యకాలంలో మరణించినవారు స్వర్గానికి వెళ్తారని హిందువుల నమ్మకం. సంక్రాంతితో ఉత్తరాయణం మొదలవుతుంది. భారతంలో స్వచ్ఛంద మరణం కలిగిన భీష్మాచార్యుడు సంక్రాంతి పర్వదినం వరకూ ఆగి, ఉత్తరాయణంలో రథసప్తమి (మాఘ శుద్ధ సప్తమి) నాడు ప్రారంభించి, రోజునకు ఒక్కొక్క ప్రాణం చొప్పున వదులుతూ, చివరకు భీష్మఏకాదశి మాఘ శుద్ధ ఏకాదశి నాడు ఐదవ ప్రాణాన్ని కూడా వదిలి, తనువు చాలించాడు.
- ఆది శంకరాచార్యుడు ఈ రోజునే సన్యాసం పుచ్చుకున్నాడు.
- సినీ నిర్మాతలు తమ సినిమాలను సంక్రాంతి సమయంలోనే విడుదల చేయటం శుభప్రదంగా భావిస్తారు.
- పుష్యమాసంలో వైష్ణవ భక్తులు ధనుర్మాస వ్రతాన్ని ఆచరించి సంక్రాంతి రోజున గోదాకల్యాణం జరిపి తమ వ్రతాన్ని పరిసమాప్తి చేస్తారు.
- మూడు రోజులలో పూర్తవుతూ అందరికీ ఆనందాన్ని పంచే పండుగను ఘనంగా సాగనంపేందుకు పుట్టినదే రథం ముగ్గు. అందరూ ఒకరికి ఒకరు తోడుంటూ కలసి సహజీవనం సాగించాలి అనే సంకేతాలతో ఒక రథం ముగ్గు తాడును మరొక ఇంటి వారి ముగ్గుతో కలుపుతూ పోతూంటారు.



## భోగిమంటలు

మూడురోజులపాటు సాగే సంక్రాంతి పండుగలో మొదటి రోజున నాలుగు మార్గాల కూడలిలో వేయబడే పెద్ద మంట. అప్పటి నుండి ఇంతకంటే మరింత వేడితో ఉత్తరాయణ సూర్యుడు రాబోతున్నడనే సంకేతం. దక్షణాయంలో ఉండే నిద్ర బద్ధకంతో సహా దగ్ధం చేయాలనే సంకేతంతో చీకటితోనే బోగిమంట వేస్తారు. ఇంట్లో ఉండే పాత కలపసామానులు, వస్తువులు, ఎండుకొమ్మలు లాంటివి బోగి మంటలో వేసి తగులబెడుతారు. వీటన్నిటినీ దారిద్ర్య చిహ్నలుగా బావించి తగులబెట్టాలంటారు. వేసవిలో వేడికి తగులబడే వాటిని గుర్తించాలనే మరొక సంకేతం కూడా ఇందులో ఇమిడి ఉంది.

## తిల తర్పణం

సంవత్సరంలో మిగిలిన రోజులలో నల్ల నువ్వులు వాడరు. కాని సంక్రాంతి పర్వదినాన మాత్రం నల్లనువ్వులతో మరణించిన పిత్రుదేవతలందరికీ తర్పణములివ్వడం చేస్తుంటారు. దీన్నే పెద్దలకు పెట్టుకోవడం అంటుంటారు. సంక్రాంతి పర్వదినాల్లో వారి వారి ఆచార సంప్రదాయాలను అనుసరించి దీన్ని చేస్తుంటారు. ఈ రోజు బూడిద గుమ్మడి కాయ దానం చేస్తే మంచిదని నమ్మకం.



# మళ్లీ స్టెప్పులేసిన బాలయ్య



హిందూపురం ఎమ్మెల్యే, టాలీవుడ్ సీనియర్ నటుడు బాలకృష్ణ నటించిన డాకు మహారాజ్ సినిమాకు పాజిటివ్ టాక్ రావడంతో.. ఆ మూవీ యూనిట్ ఆదివారం రాత్రి సక్సెస్ పార్టీ నిర్వహించింది. హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో జరిగిన ఈ పార్టీకి బాలకృష్ణతో పాటు ఆ సినిమా దర్శకుడు, నిర్మాత, హీరోయిన్లు, పలువురు హీరోలు హాజరై సందడి చేశారు. డాకు మహారాజ్ సక్సెస్ పార్టీలో బాలయ్యతో పాటు యంగ్ హీరోలు విశ్వక్సేన్, సిద్ధూ జొన్నలగడ్డ హంగామా చేశారు. సిద్ధూ, విశ్వక్సేన్ చెంపలపై బాలయ్య ముద్దులు పెట్టి.. అందర్నీ హుషారుపరిచారు. ఈ ఇద్దరు హీరోలు కూడా బాలకృష్ణపై తమకున్న అభిమానాన్ని చూపించారు. ఈ ముద్దుల వీడియో నెట్టింట తెగ వైరల్ అవుతోంది. నా సక్సెసే మీ సక్సెస్ అని, ఇది ఫిల్మ్ ఇండస్ట్రీ సక్సెస్ అని డాకు మహారాజ్ పేర్కొన్నారు. ఇక ఊర్వశి రౌతేలాతో బాలయ్య మళ్లీ స్టెప్పులేశారు. దబిడి దిబిడి పాటకు డ్యాన్స్ చేస్తూ ఊర్వశితో ఊగిపోయారు బాలయ్య. బాలయ్య స్టెప్పులేస్తూ ఆమె దగ్గరకు రాగానే.. ఊర్వశి అటు నుంచి పక్కకు వెళ్లిపోయింది. అయితే ఈ వీడియోని ఊర్వశి తన ఇన్‌స్టాలో పోస్టు చేయడంతో వైరల్ అయింది. దబిడి దిబిడి పాట స్టెప్పులపై సోషల్ మీడియాలో విపరీతమైన ట్రోలింగ్ జరిగిన విషయం తెలిసిందే. ఎమ్మెల్యే అయిన బాలకృష్ణతో అసభ్యకరమైన స్టెప్పులు వేయించారంటూ శేఖర్ మాస్టర్‌ను నెటిజన్స్ ఏకిపారేశారు. కూతురు వయసున్న ఊర్వశి రౌతేలాతో బాలయ్య అలాంటి స్టెప్పులేయడం అసభ్యకరంగా ఉందని కామెంట్ చేశారు. సక్సెస్ పార్టీలో మరోసారి ఊర్వశితో బాలయ్య అదే స్టెప్పులేయడం కాస్త వైరల్ అయింది.

### డాకు మహారాజ్‌కు మొదటి డే వసూల్ ఎంతో తెలుసా..?

కాగా వరల్డ్ వైడ్‌గా ఓపెనింగ్ డేన డాకు మహారాజ్ రూ.56 కోట్లు వసూళ్లు రాబట్టింది. బాలకృష్ణ కెరీర్‌లోనే ఇది బిగ్గెస్ట్ ఓపెనింగ్ కావడం విశేషం.డాకు మహారాజ్ సంక్రాంతి బ్లాక్ బస్టర్స్‌లో ఒకటిగా నిలువడం ఖాయమని తాజా ఫిగర్ క్లారిటీ ఇచ్చేస్తుంది. మరి రాబోయే రోజుల్లో బాలకృష్ణ వసూళ్ల పర్వం ఎలా ఉండబోతుందనేది ఆసక్తికరంగా మారింది. ఈ మూవీలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా, ప్రగ్యాజైశ్వాల్ ఫీమేల్ లీడ్ రోల్స్‌లో నటించగా.. రోనిత్ రాయ్, శ్రద్ధా శ్రీనాథ్, చాందినీ చౌదరి ఇతర కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రంలో బాలీవుడ్ యాక్టర్ బాబీ డియోల్ విలన్‌గా నటించాడు. ఈ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా తెరకెక్కించారు.



## బికినీలో శ్రియ సొగసులు

శ్రియ ప్రస్తుతం కుర్ర హీరోయిన్లకు పోటీ ఇచ్చేలా బికినీలో పోజులు పెట్టేసింది. తన కూతురు రాధ బర్త్ డే అంటూ ఫ్యామిలీ అంతా కలిసి అలా వెకేషన్‌కు వెళ్లినట్టుగా ఉన్నారు. ఇక అక్కడ ఇలా తన ఫ్యామిలీతో కలిసి శ్రియా దుమ్ములేపేసింది. తాజాగా శ్రియా వదిలిన బికినీ అందాలను చూసి కుర్రాళ్లకు దిమ్మ తిరిగి పోయి ఉంటుంది. అసలే శ్రియా ఇప్పటికీ తన నాజూకు అందంతో నెట్టింట్లో మంటలు పుట్టించేస్తుంటుంది. ఇప్పుడు ఇలా ఏకంగా బికినీలో ట్రీట్ ఇచ్చేసింది. శ్రియా ఒకప్పుడు టాప్ హీరోలందరితో నటించి ఎన్నో బ్లాక్ బస్టర్ హిట్లను తన ఖాతాలో వేసుకుంది. టాలీవుడ‍్‌లో టాప్ హీరోలందరితో నటించడమే కాకుండా ఆ టైంలో ఉన్న కుర్ర హీరోలతోనూ సినిమాలు చేసింది. అటు సీనియర్స్, ఇటు జూనియర్స్ అంటూ అందరితో కలిసి స్టెప్పులు వేసింది. చిరు, బాలయ్య, నాగ్, వెంకీ ఇలా అందరితోనూ శ్రియాకు బ్లాక్ బస్టర్ హిట్లున్నాయి. ఇక ప్రభాస్, మహేష్, పవన్ కళ్యాణ్ వంటివారితోనూ నటించి హిట్లు కొట్టేసింది. టాలీవుడ్‌లో పీక్ టైంను చూసింది. అలాంటి తరుణంలోనూ శ్రియా పక్క భాషల్లోనూ నటించడం స్టార్ట్ చేసింది. ఇక టాలీవుడ్‌కు దూరంగా మెల్లిగా అలా వెళ్తూ వచ్చింది. ఆ టైంలోనే కొత్త హీరోయిన్లు కూడా వస్తూ ఉండటంతో శ్రియాకు ఆఫర్లు తగ్గాయి. బాలీవుడ్, కోలీవుడ్‌లోనూ శ్రియా మంచి రోల్స్‌ను పోషిస్తూ వచ్చింది. మధ్యలో శ్రియా గ్యాప్ ఇచ్చి మళ్లీ సెకండ్ ఇన్నింగ్స్‌లా తెలుగులో ట్రై చేసింది. గమనం అంటూ ఇలా ఏవో కొన్ని ప్రయోగాలు చేసింది. ఆర్ఆర్ఆర్ మూవీ అయినా శ్రియాకు మంచి ఆఫర్లను తెచ్చి పెడుతుందని అనుకుంటే అదీ జరగలేదు. ఇప్పుడు శ్రియా తెలుగులో ఆఫర్ల కోసం చూస్తున్నట్టుగా కనిపిస్తోంది. కానీ ఆమె ఫోకస్ ఎక్కువగా బాలీవుడ్ మీదే ఉన్నట్టుగా కనిపిస్తోంది. అందుకే ముంబైలో సెటిల్ అయింది. ఇక అప్పుడప్పుడు నెట్టింట్లో మాత్రం అందాల ఆరబోతతో మంటలు పెట్టేస్తుంటుంది.



## దావూది పాటను దించేసిన బుడ్డోడు

### ఇంప్రెస్ అయిన తారక్

సోషల్ మీడియాలో చిన్నారుల డ్యాన్స్ వీడియోలు తరచూ చూస్తూనే ఉంటాం. అయితే కొన్ని వీడియోలు మాత్రం నెటిజన్లను కట్టిపడేస్తుంటాయి. అలాంటి వీడియోనే ఒకటి నెట్టింట రౌండప్ చేస్తోంది. తారక్ నటించిన దేవర సినిమాలోని దావూది సాంగ్ ఏ రేంజ్‌లో ఫేమస్ అయ్యిందో తెలిసిందే. అయితే ఇదే పాటకు ఓ స్కూల్ ఈవెంట్‌లో ప్లే చేశారు. చిన్నారులంతా కలిసి డ్యాన్స్ చేయగా.. అందులో ఉన్న ఓ బుడ్డోడు మాత్రం దావూది సాంగ్‌కు చాలా స్టైలిష్‌గా డ్యాన్స్ చేసి ఔరా అనిపిస్తున్నాడు. విద్యార్థులంతా దావూది స్టెప్పులేస్తుంటే అందులో ఉన్న ఓ చిన్నోడు.. మధ్యలో ఉన్న బుడ్డోడికి బ్లాక్ గాగుల్స్ ఇచ్చాడు. ఇంకేంటి ఆ గాగుల్స్ పెట్టాక మరింత చెలరేగిపోయాడు. ఈ వీడియో నెటిజన్లను కట్టిపడేస్తుంది.

## ఈ క్షణాలు మరిచిపోను

### దుబాయ్‌లో అజిత్‌కుమార్

కోలీవుడ్‌లో మల్టీ టాలెంటెడ్ స్కిల్స్ ఉన్న యాక్టర్లలో టాప్‌లో ఉంటాడు అజిత్‌కుమార్. ఈ స్టార్ యాక్టర్ సినిమాలతో కోట్లాది మంది అభిమానులకు వినోదాన్ని అందించడమే కాదు తన రేసింగ్ స్కిల్స్‌తో యావత్ భారతదేశ గొప్పతనాన్ని మరోసారి ప్రపంచానికి చాటి చెప్పాడు. దుబాయ్ 24 సిరీస్‌లో భాగంగా అజిత్ కుమార్ టీం జరిగిన ఎండ్యూరెన్స్ రేసు లో పాల్గొన్న విషయం తెలిసిందే. ఈ రేసింగ్‌లో అజిత్ కుమార్ టీం పోర్చే 992 కేటగిరీలో 3వ స్థానంలో నిలువగా.. దుబాయ్ 24 సిరీస్‌లో 23వ ప్లేస్‌ను కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా అజిత్ కుమార్ రెపరెపలాడుతున్న మువ్వన్నెల జాతీయ జెండాను పట్టుకొని గ్యాలరీవైపుకు ఆనందంతో పరుగెత్తుకొచ్చాడు. అందరికీ భారత జెండాను చూపిస్తూ దేశమంతా గర్వించేలా చేశాడు. ఇప్పుడీ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. కార్ రేసింగ్‌లో టాప్ ప్లేస్‌లో నిలిచిన అజిత్ కుమార్ టీంకు అభిమానులు, ఫాలోవర్లు, రేసింగ్ లవర్స్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. కొన్ని రోజులుగా దుబాయ్ కార్ రేసింగ్ కోసం ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొంటుడగా అజిత్ కారు ట్రాక్‌ను ఢీకొట్టి పల్టీలు కొట్టడంతో భారీ ప్రమాదం తప్పింది. స్వల్ప గాయాలతో బయటపడ్డ అజిత్ కుమార్ తన టీంతో కలిసి ఏ మాత్రం తగ్గేదేలా అంటూ సత్తా చూపించి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచాడు.





## ఆ రోజులు గుర్తుకొస్తున్నాయి

### 'అల వైకుంఠపురములో' సినిమాకు ఐదేళ్లు

అల్లు అర్జున్ హీరోగా నటించిన చిత్రం 'అల వైకుంఠపురములో'. త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో కూపొందిన ఈ చిత్రంలో పూజా హెగ్డే కథానాయిక. అల్లు అరవింద్, రాధాకృష్ణ సంయుక్తంగా నిర్మించారు. వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన మూడో చిత్రం బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచింది. 2020లో సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ సినిమా వచ్చి ఐదేళ్లు పూర్తి కావడంతో అల్లు అర్జున్ ఆ రోజులను గుర్తు చేసుకున్నారు. ఈ చిత్రం నా హృదయంలో ఎప్పటికీ ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంటుందని పోస్ట్ చేశారు. సినిమా థియేటర్లు ఇంతటి ఘన విజయాన్ని అందించిన త్రివిక్రమ్, చినబాబు, అల్లు అరవింద్, తమన్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ అద్భుతమైన చిత్రానికి జీవం పోసిన నటీనటులు, సిబ్బందితో పాటు మీ అందరి ప్రేమకు కృతజ్ఞతలు అంటూ ట్విటర్‌లో పోస్ట్ చేశారు.





# సంతోషాల కాంతి.. సంబురాల సంక్రాంతి

- ఘనంగా భోగి
- నేడు సంక్రాంతి
- రేపు కనుమ



సంక్రాంతి లేదా సంక్రమణం అంటే చేరుట అని అర్థం. మేషం మొదలైన 12 రాశులలో సంచరించే సూర్యుడు ముందున్న రాశి నుండి తరువాతి రాశిలోనికి ప్రవేశించడమే సంక్రాంతి. సూర్యుని చలనంలో (రధయాత్రలో) ఘట్టాలు నాలుగు. అవి మేష, తుల, కటక, మకర సంక్రమణాలు. వీటిలో మకర సంక్రమ ణాన్ని సంక్రాంతి పండుగగా వ్యవహ రిస్తారు. మార్గశిరం పూర్తి కాగానే ఉత్తరాయణం మొదలవుతుంది. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే కాలమే మకర సంక్రమణము. ఇక్కడి నుండి ఉత్తరాయణ పుణ్యకాలము ప్రారంభం. శారీరక పరిశ్రమకు, పూజలకు, సాధనలకు, కృషికి అనువైన, ఆవశ్యకత ఉన్న కాలము ఉత్తరాయనము. కర్కాటక రాశిలోకి సూర్యుడు ప్రవేశించిన మొదలు తరువాత సింహ, కన్య, తుల, వృశ్చికం, ధనూ రాశులలో కొనసాగినంత కాలము దక్షిణా యణము.

మానసికమైన అర్చన కు,ధ్యానానికీ, యోగానికీ, దీక్షలకు, బ్రహ్మచర్యానికి, నియమ నిష్టలకు అనువైన, ఆవశ్యకత ఉన్న కాలము దక్షిణాయణము. పన్నెండు నెలల సంవత్సర కాలములో ఆరు నెలల దక్షిణాయణము దేవతలకు ఒక రాత్రి, ఆరు నెలల ఉత్తరాయణము దేవతలకు ఒక పగలు. కనుక దేవతలు మేలుకునే కాలము ఉత్తరాయణ పుణ్య కాలము. కనుకనే ఉత్తరాయనము వరకూ ఎదురు చూసి ఉత్తరాయణము ప్రవే శించిన తర్వాత తనువును చాలించా డు మహానుభావుడైన భీష్ముడు. ఉత్తరా యణ పుణ్యకాలమైన సంక్రాంతి రోజు చేయు ఏ దానమైన శ్రేష్టమైనదని చెప్ప బడింది. ధాన్యం, ఫలాలు, విసనకర్ర, వస్త్రం, కూరగాయాలు, దుంపలు, నువ్వులు, చెరకు మొదలైనవి దానం చేస్తారు. గోదానం చేస్తే స్వర్గ వాసం కలుగుతుందని విశ్వసిస్తారు.



## ● భోగి

సాధారణంగా జనవరి 14న జరుపుతారు. ఈ రోజున ఉదయం తెల్లవారక ముందే అందరూ లేచి భోగి మంటలు వెలిగిస్తారు. సంవత్సరంలో ఆ కాలంలో ఉండే చలి పారదోలడానికే కాక ఇంకో సందర్భంగా కూడా జరుపుకుంటారు. ఇంట్లో ఉండే పాత చీపుర్లూ, తట్టలూ, విరిగిపోయిన బల్లలూ వగైరాలను వదిలేసి, కొత్తవాటితో నిత్య నూతన జీవితం ఆరంబించటానికి గుర్తుగా కూడా ఈ రోజున భోగి మంటలు వెలిగిస్తారు.

సాయంత్రం పూట చాలా ఇళ్ళలో మహిళలు, చిన్న పిల్లలు బొమ్మల కొలువును ఏర్పాటు చేస్తారు. దీనిలో పిల్లలు తమ దగ్గర ఉన్న వివిధ రకాల ఆటవస్తువులను ప్రదర్శనగా ఉంచి ఆనందిస్తారు. ఇంకొంత మంది భోగి పళ్లపేరంటం ఏర్పాటు చేస్తారు. ఇక్కడ పేరంటాళ్ళు, బంధువులు కలుసుకుని రేగిపళ్ళు, శనగలు,పూలు, చెరుకుగడలు, కొన్ని నాణాలను కొత్త దుస్తులు వేసుకున్న పి ల్లలపై ఆశీర్వాద సూచకంగా కుమ్మరించి దిష్టి తొలగిస్తారు. ఈ పేరంటానికి వచ్చినవారికి తాంబూలాలతో పాటు దుస్తులు, పసుపు, కుంకుమలు ఇవ్వడం ఆనవాయితి.



## ● సంక్రాంతి

రెండవ రోజయిన సంక్రాంతి రోజున పాలు పొంగించి, మిఠాయిలు తయారు చేస్తారు. దాదాపుగా అందరి ఇళ్లలో అరిసెలు, బొబ్బట్లు, జంతికలు, చక్కినాలు, పాల తాలుకలు, సేమియా పాయసం, పరవాన్నం, పులిహోర, గారెలు మొదలయిన వంటకాలు చేసి, కొత్తదుస్తులు ధరించి ఈ పండుగను ఆస్వాదిస్తారు. ఈ రోజున పిత్రు దేవతలకు తర్పణాలు వదులుతారు. ప్రతీ సంక్రమణానికీ పితృతర్పణాలు ఇవ్వాలి. కాని మిగిలిన పదకొండు సంక్రమణాలకు ఇవ్వకపోయినా, ఈ మకర సంక్రమణానికి మాత్రం తప్పకుండా పితృతర్పణాలు ఇస్తారు. సంక్రాంతి రోజులలో ఇంకో సుందర దృశ్యం. గంగిరెద్దులను ఆడించడం. చక్కగా అలంకరించిన గంగిరెద్దులను ఇంటింటికీ తిప్పుతూ, డోలు, సన్నాయి రాగాలకు అనుగుణంగా వాటిచేత చేయించే నృత్యాలు చూడటానికి రమణీయంగా ఉంటాయి. ఆ గంగిరెద్దులు మనము ఇచ్చే కానుకలను స్వీకరిస్తున్నట్లుగా తలలు ఊపుతూ ధన్యవాదాలు తెలుపుతున్నట్లు మోకాళ్ల మీద వంగటం వంటి విద్యలు వాటికి నేర్పిస్తారు. అయ్యగారికి దండం పెట్టు, అమ్మగారికి దండం పెట్టు అంటూ గంగిరెద్దుల వాళ్లు సందడి చేస్తారు. కొత్త ధాన్యం వచ్చిన సంతోషంతో కొందరు వారికి ధాన్యం కూడాఇస్తారు. హరిలో రంగ హరీ అంటూ నడినెత్తిపై నుంచి నాసిక దాకా తిరుమణి పట్టెలతో, కంచు గజ్జెలు ఘల్లుఘల్లుమంటుంటే చిందులు తొక్కుతూ, చేతుల్లో చిరుతలు కొడుతూ కోడిగుడ్డు లాంటి బోడి తలపై రాగి అక్షయపాత్ర కదలకుండా హరిదాసు ప్రత్యక్షమవుతాడు.. అతడి కీర్తనలు వినసొంపుగా ఉంటాయి.



## ● కనుమ

మూడవ రోజయిన కనుమ వ్యవసాయంలో తమకు ఎంతో చేదోడువాదోడు ఉన్నందుకు పశువులకు శుభాకాంక్షలు తెలుపటానికి కనుమ పండుగ జరుపుతారు. కొన్ని ప్రాంతాలలో కోడి పందాలు కూడా నిర్వహిస్తారు. అయితే ఆ పందాలను జీవహింసగా భావించి రాష్ట్ర ప్రభుత్వం నిషేధించింది. అంతే కాదు, వనభోజనాలను కూడా ఈరోజే నిర్వహిస్తుంటారు. కనుమ రోజు మినుము తినాలనేది సామెత. దీనికి అనుగుణంగా, ఆ రోజున గారెలు, ఆవడలు చేసుకోవడం ఆనవాయితీ. కనుమ మరునాటిని ముక్కనుమ అని అంటారు. దీనికి బొమ్మల పండుగ అని పేరు. దక్షిణ భారతదేశం లోని ప్రజలు ఈ పండుగ మూడు రోజులను శ్రద్ధాసక్తులతో జరుపుకుంటారు.

కనుమ రోజు మాంసాహారం తినడం తెలుగు రాష్ట్రాల్లో ఆనవాయితీ గా వస్తూంది. మాంసాహారులు కాని వారు, గారెలతో (మినుములో మాంసకృతులు హెచ్చుగా ఉంటాయి కనుక దానిని శాకా హార మాంసంగా పరిగణించి కాబోలు) సంతృప్తి పడతారు. అలాగే కనుమ రోజున ప్రయాణాలు చెయ్యకపోవడం గమనించవచ్చు.



- జోడేఘాట్‌ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం
- జిల్లా ఇన్‌చార్జీ మంత్రి సీతక్క
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- జంగుబాయి క్షేత్రంలో పూజలు
- ఆదివాసీ సంప్రదాయ చీరకట్టుతో సీతక్క..
- వాహనదారులు నిబంధనలు పాటించాలి..

# కొమురం భీం స్ఫూర్తితో జిల్లా అభివృద్ధికి కృషి









**ఆసిఫాబాద్, జనవరి 13 (ప్రభాత సమాచారం)**

జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క సోమవారం జిల్లాలోని పలు ప్రాంతాల్లో రూ.6.60 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఆదివారం రాత్రి రెబ్బెన మండలం గోలేటిలోని సింగరేణి గెస్ట్‌హౌజ్‌కు చేరుకున్న మంత్రికి కాంగ్రెస్ శ్రేణులు స్వాగతం పలికాయి. సోమ వారం ఉదయం కలెక్టర్ వెంకటేష్‌దోత్రే ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. రెబ్బెన, ఆసిఫాబాద్, కెరమెరి మండలాల్లో ఆరుకోట్ల పైచిలుకు పనులకు భూమిపూజ, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. రెబ్బెనమండలం గంగాపూర్ రూ.10లక్షలతో నిర్మించిన శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ఆర్చ్ పనులకు శంకుస్థాపన, ఆసిఫాబాద్ పట్టణం లోని జన్కాపూర్‌లో రూ.1.35కోట్లతో బాల సదన్ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనం తరం రూ.19లక్షలతో నిర్మించిన ఆదర్శ అంగన్ వాడీ భవనాన్ని ప్రారంభించారు. వాంకిడి మండ లం కేజీబీవీ పాఠశాలను జూనియర్ కళాశాలను ఉన్నతీకరించారు. కెరమెరి మండలం జోడేఘాట్‌లో పర్యాటక అభివృద్ధికి రూ.4.96కోట్లతో చేప ట్టనున్న పనులను శంకుస్థాపన చేశారు. అనం తరం ఆదర్శ అంగన్వాడీ కేంద్రంలో ఎమ్మెల్యే కోవలక్ష్మి, కలెక్టర్ వెంకటేష్ దోత్రేతో కలిసి అన్న ప్రాసన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో డీసీసీఅధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావు, నియోజకవర్గపార్లమెంట్ ఇన్‌చార్జి సుగుణక్క, శ్యాం నాయక్, భాస్కర్, బాలేష్‌గౌడ్, చరణ్, శ్యాం, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. జిల్లాకేంద్రం లోని మెడికల్ కాలేజీకి ఉచిత బస్సు సౌకర్యం, డైట్‌కాలేజీలో అధ్యాపకుల నియామకం, అడ్మి షన్లు జరిపించి ఈ సంవత్సరం విద్యాబోధన చేపట్టాలని కోరుతూ మంత్రికి ఎమ్మెల్యే కోవ లక్ష్మి వినతిపత్రం అందజేశారు. జిల్లాలో మంత్రి పర్యటనను వేగంగా జరిపారు.

**వాహనదారులు నిబంధనలు పాటించాలి..**



అందరూ రోడ్డు భద్రతా ప్రమాణాలను పాటించాలి ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా మనం తప్పు చేస్తూ ఇతరుల ప్రాణాలను ప్రమాదంలో పడేయవద్దని తెలంగాణ మంత్రి సీతక్క సూచించారు. ఆసిఫాబాద్‌లో జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలంటే అందరూ రోడ్డు భద్రతా ప్రమాణాలను పాటించాలన్నారు. బైక్‌పై వెళ్లేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. పార్టీలకు వేలాది రూపాయలు ఖర్చు చేసే మనం హెల్మెట్ కోసం వెయ్యి రూపాయలు ఖర్చు చేయకపోవడం బాధాకరమన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చున్నారు.

**ప్రకృతి ఆదివాసీలకు దైవం..**

ప్రకృతి ఆదివాసీలకు దైవం అని మంత్రి సీతక్క అన్నారు. కెరమెరి మండలంలో కొలువైన జంగుబాయి పుణ్యక్షేత్రాన్ని దర్శించుకున్నారు. గిరిజన సంప్రదాయ పద్ధతిలో దుస్తులు ధరిం చిన మంత్రి సీతక్క, ఎమ్మెల్యే కోవ లక్ష్మి, ఆత్రం సుగుణ అందరినీ ఆకట్టుకున్నారు. అమ్మవారి గుహలో పూజలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా మంత్రి మాట్లాడుతూ దీపం రూపంలో ఉన్న అమ్మను దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. రూ.50లక్షలతో జంగు బాయి క్షేత్రంలో మౌళిక వసతులు కల్పిస్తామని హామీఇచ్చారు.

**జోడేఘాట్‌ను సందర్శించిన మంత్రి..**

కుమరం భీం పోరుగడ్డ అయిన జోడేఘాట్‌ను పర్యాటక కేంద్రంగా మారుస్తామని సీతక్క అన్నా రు. సోమవారం కెరమెరి మండలంలోని జోడేఘాట్‌ను సందర్శిం చారు. భీం విగ్రహానికి పూల మాలలు, సమాదివద్ద పుష్పాం జలి ఘటించారు. భీం వర్ధంతిని ప్రభుత్వం అధికారి కంగా నిర్వహిస్తుందన్నారు. ఆదివాసీలకు దుప్పట్లు పంపిణీ చేశారు.

**ఫ్లెక్సీలు తొలగించే టైం లేకుండా పని చేస్తున్నారా?**



రోడ్ల పై ఉన్న ఫ్లెక్సీలను తొలగించే టైం కుడా లేకుండా మున్సిపాలిటీ అధికారులు పనిచేస్తున్నారా అని జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క జిల్లా అధికారుల పై ఫైర్ అయినట్లు సమాచారం. సోమవారం పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనకు జిల్లా కేంద్రానికి వచ్చిన ఆమె జిల్లా కేంద్రంలోని ప్రధాన రోడ్ల పై ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ కవిత, బీఆర్ఎస్ పార్టీ ఫ్లెక్సీలను ఉద్దేశించి మాట్లాడినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ అభివృద్ధి పథకాల ఫ్లెక్సీల మినహా, మిగితా ఫ్లెక్సీలను ఎప్పటికప్పుడు తొలగించాలని తెలియదా అని అధికారుల పై అసహనం వ్యక్తం చేశారు. ఆ వెంటనే స్పందించి అధికారులు మున్సిపాలిటీ అధికారులను ఆదేశించడంతో రోడ్ల పై పార్టీ జెండాలు, ఫ్లెక్సీలను తొలగించారు.

**ఆదివాసీ సంప్రదాయ చీర కట్టుతో సీతక్క**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా కెరమెరి మండలం లోని జంగుబాయి జాతర కి హాజరైన జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క ఆదివాసీ గిరిజన సంప్రదాయ చీర కట్టుతో ఆకట్టుకున్నారు. ఎప్పుడూ చీరకట్టు లో కనిపించే సీతక్క సోమవారం జంగుబాయి పుణ్య క్షేత్రంలో మాత్రం స్థానిక ఆదివాసీ గిరిజన మహిళలు ధరించే గోలుసు, కడియాలు మేడకు, చేతులలో వేసుకుని ఆదివాసీల గ్రీన్ కలర్ చీర కట్టుకుని సంప్రదాయాన్ని చాటారు. మంత్రితో ఎమ్మెల్యే కోవ లక్ష్మి సైతం ధరించారు. ఆదివాసీ సాంస్కృతిక సంప్రదాయాలు చాలా గొప్పవి, వాటి కాపాడి కొనసాగించాలని మంత్రి సూచించారు.

# యంగ్ ఇండియా కే బోల్‌లో భాగస్వాములు కావాలి

**ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**

**ఉట్నూర్, జనవరి 13 (ప్రభాత సమాచారం)**



దేశవ్యాప్తంగా యువతి యువతను మేల్కొల్పి, పేదల పక్షాన ప్రశ్నించే గొంతుకలను తయారు చేయడమే యంగ్ ఇండియా కే బోల్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని కొరారు. సోమవారం ఉట్నూరు మండల కేంద్రం లోని తన క్యాంపు కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి యంగ్ ఇండియా కే బోల్ సీజన్ - 5 కి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఉన్న యువతను పేద ప్రజల పక్షాన పోరాటంలో చేయడంలో భాగంగా యంగ్ ఇండియా కే సీజన్ - 5 ను ప్రారంభించడం జరిగిందని, సమస్యల పరిష్కారంలో యువత ముందు వరుసలో ఉండాలనే మంచి ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందన్నారు. యంగ్ ఇండియా కే బోల్ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలనుకునే యువతి యువకులు గూగుల్‌లో లింక్ అందుబాటులో ఉందని, అందులో వివరాలను పొందుపరిచే భాగస్వాములు కావచ్చున్నారు. గెలుపొందిన వారికి నగదు బహుమతుల ప్రధానం ఉంటుందని తెలిపారు. ఇందులో గెలిచిన వారికీ ఏఐసీసీ జాతీయ అధికార ప్రతినిధిగా నియమించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సమరసింహారెడ్డి, ఖానాపూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అరికిళ్ల పరమేశ్వర్, నిర్మల్ నియోజకవర్గ అధ్యక్షుడు హర్షద్, ఉట్నూర్ మండల అధ్యక్షుడు తిగుట్ల రాజ్ కుమార్, ఇంద్రవెల్లి మండల అధ్యక్షుడు ఇమ్రాన్, జన్నారం మండల అధ్యక్షుడు గణేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు భాస్కర్, మహేష్, కిరణ్, తిరుపతి, అఖిల్, మల్లేష్, తిరునగిరి విష్ణు మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల్లోనే పిల్లలను చేర్పిద్దాం

**బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకుందాం**

**ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**



**ఉట్నూర్, జనవరి 13 (ప్రభాత సమాచారం)**

తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు నిర్మాణమవుతుందని, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ గురుకులాలను తీర్చిదిద్దుతున్నామని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. సోమవారం ఉట్నూరు మండల కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో నచ్చన్ ఎల్లాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శకుంతలతో కలిసి కామన్ ఎంట్రన్స్ టెస్ట్ - 2025కు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. రాష్ట్రంలోని నిరుపేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సాంఘిక, గిరిజన, బిసి గురుకులాలలో 5వ తరగతి ప్రవేశాలకు, ఎస్సీ ఎస్టీ గురుకులాల్లో 6 నుండి 9తరగతి వరకు, సాం ఘిక సంక్షేమ చాలా గౌలిదొడ్డి, అలుగునూరులో 9తరగతి సిఓఈ, అదే విధంగా ఎస్ఓఈ ఖమ్మం, పరిగి,8వ తరగతిలో, రుక్మాపూర్ సైనిక్ స్కూల్, మల్కాజ్ గిరి ఫైన్ ఆర్ట్ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశాలకు గాను దర ఖాస్తులు స్వీకరించబడుతున్నాయని తెలిపారు. అర్హులైన విద్యార్థిని, విద్యార్థులు tgcet.cgg.gov.in ద్వారా ఆన్లైన్‌లో అప్లై చేసుకోవాలన్నారు. చివరి తేదీ ఫిబ్రవరి 1 అని అప్లై చేసుకునే విద్యార్థులు మీ సేవ కేంద్రాలకు, ఆన్లైన్ అప్లై చేసుకోవాలని సూచించారు. ఈ పాఠశాల సిబ్బంది, భూక్యా భిక్కు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# డయల్ 100కి ఫోన్ చేసిన వ్యక్తిపై కేసు

**కుభీర్, జనవరి 13 (ప్రభాత సమాచారం)**

కుభీర్ పోలీస్ పరిధిలో మద్యం మత్తులో డయల్ 100కి ఫోన్ చేసి పోలీసు వారు సాం గ్రామానికి రావాల్సిందే అంటూ న్యూ సెన్స్ చేసిన రోహిత్ కుమార్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పి. రవీందర్ తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించాల్సిన డయల్ 100 న నవరంగా ఉపయోగిస్తే కటిన చర్యలుంటాయన్నా రు. మాలేగంలో పెట్రోల్ కార్ విధులు నిర్వహిస్తున్నారు. పోలీసులకు మద్యం మత్తులో సాంవ్లీగ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు రోడ్డు కనిపించారు. నచ్చజెప్పి స్వగ్రామానికి పంపించారు. ఆ తర్వాత రోహిత్ కుమార్ డయల్ 100కి పదే పదే ఫోన్ చేసి సమస్య చెప్పకుండానే పోలీసు వారు రావాల్సిందే అంటూ న్యూసెన్స్ చేశాడు. డయల్ 100ను వినియోగపరుచుకోవాలే కానీ దుర్వినియోగం చేయొద్దన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి సేవలు అందించడానికి అంతరాయం కలిగే అవకాశం ఉంటుందని గుర్తు చేశారు. సరదాకు100ను వాడుకోవద్దని ప్రమాదంలో ఉన్నవారికి సంజీవనిలా 100 ఉపయోగపడుతుందని ఆయన అన్నారు.